మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 1 విశాఖపట్నం, 29 సెప్టెంబరు 2022 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## 32 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం

29, సెప్టెంబరు 1990 విజయదశమి నాడు ప్రారంభమైన విశాఖ సమాచారమ్ 32 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని కొనసాగించి నేడు 33వ సంవత్సరంలో ప్రవేశించింది. పత్రిక నిర్వహణ అంటే దినదిన గండం లాంటిదని, నిత్య నరకమని, నిరంతర అగ్ని పరీక్ష అని, కోరి కొరివితో తల గోక్కోవడమేనని ఎందరో హితులు ఆనాడు సలహా ఇచ్చి విశాఖ సమాచారమ్ దినపత్రిక ముద్రణ ఉద్దేశాన్ని మానుకోమని చెప్పిన హితవు ఈ 32 ఏళ్లలోనూ నిరంతరం సాక్షాత్కారమవుతూనే ఉంది.

ఏ శక్తి వెన్నంటి నడిపిస్తోందో కానీ, నిరంతర వెన్నుపోట్లు తట్టుకుంటూ నిత్యం కొత్త రక్తం ఎక్కించుకుంటూ ఈ ప్రయాణం అవసరమా ? అని నిరంతరం తర్కించుకుంటూ ఆగలేక, సాగలేక పడుతున్న యాతన అధిగమిస్తున్న మైలురాళ్లను చూసి మరిచిపోయేలా చేస్తోంది. గడచిన 32 ఏళ్లలోను పత్రికా రంగంలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. ఎలక్ట్రానిక్ మీడియా రంగ ప్రవేశం, అనంతరం డిజిటల్ మీడియా రంగ ప్రవేశం, ఫ్లెక్స్ ప్రింటింగ్ ద్వారా ప్రచార పర్వం ప్రింట్ మీడియాను అతలాకుతలం చేశాయి. ఒక సందేశాన్ని బాధ్యతగా, ఉపయుక్తంగా పాఠకులకు చేరవేసే బాధ్యతాయుతమైన పాత్రికేయ పాత్ర నేడు హేళనకు గురి అవుతోంది. అన్ని రంగాల మాదిరిగానే ప్రింట్ మీడియాలో కూడా తెలివైన వ్యక్తులు, బ్రతకనేర్చిన వ్యక్తులు, పరాన్నభుక్కులు, దురాశ, దుర్నీతి, దుష్ప్రభావాల మేరు నగధీరులు ప్రవేశించి సాంప్రదాయ మీడియాను అణచివేస్తున్నారు. ఫలితంగా విశాఖ సమాచారమ్ అంటే విలువలకు కట్టుబడిన ఛాదస్తపు పత్రికలు కొన ఊపిరితో కునారిల్లుతున్నాయి.

సమాజంపట్ల ఎంతో అవగాహన గల అన్ని రంగాల ప్రముఖులు మీడియాను ఉచితంగా వాడుకోవా లనుకోవడం, అర్హతానర్హతలు మరచి ప్రతీ ఒక్కరూ పాత్రికేయ సమావేశాలు నిర్వహించడం, యాజమాన్యాలకు ఎదురు పెట్టుబడులు పెట్టగలిగిన పాత్రికేయులు రంగ ప్రవేశం చేసి వార్తా ప్రచురణలో వ్యాపార ధోరణులు ప్రవేశపెట్టడం, ఇందుకోసం అభంశుభం తెలియని అమాయకులను ప్రతినిధులుగా నియమించుకొని వారికి వేతనాలు చెల్లించక ఊరిపై పడి పీక్కు తినమని సలహాలు ఇవ్వడం ద్వారా వారు తెలిసీ తెలియని ప్రవర్తనతో ప్రజలను బెదిరించడం, భయపెట్టడం, అయితే ఫలితం లేదా తన్నులు స్వీకరించవలసిన పరిస్థితులకు చేరుకున్నారు.

చిత్రమైన విషయమేమంటే ఎంపికలు చేసిన పత్రికలు మినహా మిగిలిన వాటిలో ప్రకటనలు ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ధనం దుర్వినియోగమవుతుందని భావించే ప్రభుత్వం కూడా అందుబాటులో ఉన్న ప్రతీ ప్రసార సాధనాన్ని తమ ప్రచారానికి ఉచితంగా వినియోగించుకోవడం, విధిలేని పరిస్థితుల్లో మిగిలిన మీడియా సదరు ప్రచారాలన్నింటినీ భుజాన వేసుకొని ప్రసారం లేదా ప్రచారం చేయడం చింతించవలసిన విషయం. మీడియాను ఉచితంగా వినియోగించుకోవాలనుకునే ప్రతీ ఒక్కరూ తాము మీడియాకు తిరిగి ఏమి ఉపకారం చేస్తున్నామో ఆలోచించడం లేదు. దూరదర్శన్, ఆకాశవాణి మినహా ఏ ఒక్క మీడియా కూడా ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రయోజనమూ పొందడం లేదు. కానీ వాటి కంటే ఎక్కువగా ప్రభుత్వ కార్యక్రమాలకు, రాజకీయ నేతల ధూషణ భూషణ తిరస్కారాలకు, వ్యక్తుల వ్యక్తిగత, వాణిజ్య అవసరాలకు మీడియా ఉపయోగపడుతూనే ఉంది. ఫలితంగా ఆయా సంస్థల ఆర్థిక స్థితి దిగజారిపోతోంది.

పత్రికలకు వార్తలు సేకరించే సిబ్బంది అక్కడక్కడ లభించే విరాళాల ద్వారా బ్రతికేస్తూ యాజమాన్యాలకు పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా కాకుండా పేలవంగా తయారు చేసేందుకు దోహదపడుతున్నారు. బెల్లం మీద ఈగల్లా కనబడిన చోటల్లా వాలిపోతూ పాత్రికేయ రంగానికి మచ్చతెస్తున్నారు. జీతానికి పని చేయడానికి విలేఖరులు ముందుకు రాని దుస్థితి నేడు సమాజంలో నెలకొని ఉంది.

ఇలాంటి నరకయాతనను అనుభవిస్తూ కూడా పాఠకులకు ప్రయోజనకరమైన సమాచారాన్ని అందించాలనే లక్ష్యానికి కట్టుబడి విశాఖ సమాచారమ్ నిరవధికంగా కొనసాగుతోంది. ఈ ప్రయాణం బహుశా కొనసాగుతూనే ఉంటుంది.

-సూరంపూడి వీరభద్రరావు

## ఆర్ఐఎన్ఎల్ 40వ వార్షిక సర్వసభ్య సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్, నవరత్న పిఎస్‌యు యొక్క 40వ వార్షిక సాధారణ సమావేశం (ఏజీఎం) ఈ రోజు, 28 సెప్టెంబర్, 2022న విశాఖపట్నం లోని రిజిస్టర్డ్ కార్యాలయంలో జరిగింది.

అతుల్ భట్, సీఎండీ & డైరెక్టర్ (పర్సనల్) (Addl. ఛార్జ్) ఆర్ఐఎన్ఎల్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఉక్కు మంత్రిత్వ శాఖ (ఎంఓఎస్) అండర్ సెక్రటరీ ఎస్ నారాయణస్వామి, న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధీకృత నామినీగా భారత రాష్ట్రపతి తరపున ఏజీఎంకి హాజరయ్యారు.

అతుల్ భట్, సీఎండీ/ఆర్ఐఎన్ఎల్, ఆర్ఐఎన్ఎల్/విశాఖపట్నం వాటాదారులను ఉద్దేశించి, కంపెనీ స్థితిని వివరించారు. తన ప్రసంగంలో, 2021-22 ఆర్థిక సంవత్సరంలో (ఎఫ్‌వై) కంపెనీ ప్రారంభమైనప్పటి నుండి అత్యధికంగా రూ. 28,215 కోట్ల టర్నోవర్‌ను సాధించిందని, గత సంవత్సరంతో పోలిస్తే 57% వృద్ధిని సాధించింది. అలాగే, కంపెనీ 6 ఆర్థిక సంవత్సరాల తర్వాత పన్నుకు ముందు సానుకూల లాభాలను (పిబిటి) ఆర్జించిందని తెలిపారు . 2021-22 ఆర్థిక సంవత్సరంలో,కంపెనీ గత సంవత్సరం కంటే 148% వృద్ధితో రూ. 3469 కోట్ల ఇబిఐటి-డిఎని సాధించిందని తెలిపారు.

2021-22 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ. 1,923 కోట్ల నగదు లాభాన్ని కూడా ఆర్జించిందని శ్రీ అతుల్ భట్ తెలిపారు.

కోకింగ్ కోల్ సంక్షోభం కారణంగా క్యూ4లో కార్యకలాపాలు తగ్గించబడినప్పటికీ, గత సంవత్సరంతో(2020- 21 ) పోలిస్తే అన్ని ప్రధాన ఉత్పత్తి రంగాలలో అత్యుత్తమ పనితీరు 2021-22సంవత్సరంలో నమోదు చేయబడింది. 2021-22 సంవత్సరంలో సాధించిన 5.77 ఎంటి హాట్ మెటల్ ఉత్పత్తి భారత దేశంలోని ఏ ఒక్క పబ్లిక్ సెక్టార్ స్టీల్ ప్లాంట్ యూనిట్‌కైనా అత్యధికం. అన్ని ముఖ్యమైన టెక్నో ఎకనామిక్ పారామీటర్స్ సంవత్సరంలో అత్యుత్తమ పనితీరు నమోదు చేయబడింది.

గత సంవత్సరం కంటే హై ఎండ్ వాల్యూ యాడెడ్ స్టీల్ ఉత్పత్తి 29% పెరిగింది. వినియోగదారుల అవసరాల ఆధారంగా, 2021-22సంవత్సరంలో 22 కొత్త గ్రేడ్‌లు అభివృద్ధి చేయబడ్డాయి. సెంట్రల్ డెస్పాచ్ యార్డ్ యొక్క ప్రయోజనాలను పొందడం ద్వారా, సంవత్సరంలో అత్యుత్తమ 15.58 గంటల డెస్పాచ్ రేక్ రేటెన్షన్ సాధించబడింది.

ప్రాజెక్ట్ సేల్స్ లో కంపెనీ 81% వృద్ధిని సాధించింది. దీనితో, సెమీకండక్టర్ చిప్‌ల కొరత కారణంగా ఆటోమొబైల్ రంగం ప్రభావితమైనప్పటికీ, దేశీయ విక్రయాలలో 28% వృద్ధిని సాధించింది. హై ఎండ్ వాల్యూ యాడెడ్ స్టీల్ ఉత్పత్తిపై దృష్టి సారించడంతో, అంతకుముందు సంవత్సరం (2020-21) కంటే 18% వృద్ధి సాధించబడింది.

ఈ సందర్భంగా అతుల్ భట్ అన్ని వాటాదారులకు, ప్రత్యేకించి ఉక్కు మంత్రిత్వ శాఖ మరియు భారత ప్రభుత్వం యొక్క అని మంత్రుత్వ శాఖలకు , ఏపీ ప్రభుత్వం, సరఫరాదారులు (దేశీయ మరియు విదేశీ), వినియోగదారులు, అనుబంధ యూనిట్లు, బ్యాంకర్లు, ప్రజాప్రతినిధులు, జిల్లా పరిపాలన మరియు ఇతర మంత్రిత్వ శాఖలకు వివిధ మైలురాళ్లను సాధించడానికి కంపెనీపై (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ పై విశ్వాసం మరియు నమ్మకం మరియు నిరంతర వృద్ధికి

(మిగతా 2లో)

## 108 సేవలపై కృష్ణబాబు సమీక్ష



ఏపీలో 108 సర్వీసుల పనితీరుపై వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి.కృష్ణ బాబు సీరియస్ అయ్యారు.108 సర్వీస్ ప్రొవైడర్,టెక్నికల్ విభాగాల బాధ్యులు ఏంచేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో 104, 108 సేవలు అందుతున్న తీరుపై ఆయన ఇవాళ సమీక్ష నిర్వహించారు.

గతంలో అందిన విధంగా ఇప్పుడెందుకు 108 సేవలందడంలేదని అధికారుల్ని కృష్ణబాబు ప్రశ్నించారు. 108 సేవలపై కృష్ణ బాబుతీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. గతంలో ఐటీ విభాగం సమర్థవంతంగా పనిచేయగా ఇప్పటి ఐటీ విభాగం ఎందుకు కుంటుపడిందని ప్రశ్నించారు. సమర్థవంతంగా పనిచేసే ఐటి పార్టనర్ ను ఏర్పాటు చేసుకోవాలని వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవోను కృష్ణబాబు ఆదేశించారు. పనితీరును మెరుగు పర్చుకునేందుకు ఏంచర్యలు తీసుకున్నారని 'అక్షర' కంపెనీ ప్రతినిధుల్ని సైతం ఆయన ప్రశ్నించారు.

108 పనితీరును వివరించిన వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్టు అడిషన్ సీఈవో మధుసూదన్ రెడ్డి కృష్ణబాబుకు వివరించారు. 108 వాహనాల్ని రిపేర్ చేయడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని కృష్ణబాబు ప్రశ్నించారు.టెండర్ అగ్రిమెంట్ ప్రకారంసర్వీస్ ఇవ్వాలి కదా అన్నారు. 108 వాహనాలకు జిపిఎస్ లేకపోవడంపై సైతం తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

748 వాహనాలకు గాను 164 వాహనాలకు ట్రాకింగ్ లేకపోవడంతో సీరియస్ అయ్యారు.వాహనాల బఫర్ స్టాక్ లేకపోవడంవల్లే 108 సేవలు సరిగా అందడంలేదని తెలుసుకుని..ప్రతి జిల్లాలోనూ

(మిగతా 2లో)

## పైడిమాంబ సిరిమాను చెట్టుకు పూజలు



**విజయనగరం:** ఉత్తరాంధ్ర కల్పవల్లి, శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను చెట్టుకు, బుధవారం గంట్యాడ మండలం సిరిపురంలో ఘనంగా పూజలు నిర్వహించారు. సిరిమాను తయారీ ప్రక్రియలో భాగంగా, ముందుగా సిరిమాను, ఇరుసుమాను చెట్లకు, నిర్ణయించిన ముహూర్తం ఉదయం 8.15 గంటలకు, సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి, చెట్లను నరికే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ చెట్లను నరికి బుధవారం సాయంత్రానికి విజయనగరం పట్టణం, హుకుంపేటలోని పూజారి ఇంటికి తరలించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, పైడితల్లి అమ్మవారు ప్రజలందరినీ చల్లగా చూడాలని, అమ్మవారి దయతో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి

(మిగతా 2లో)

## వైష్ణవీ దేవి అవతారంలో రాజశ్యామల అమ్మవారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శ్రీ శారదాపీఠంలో శరన్నవరాత్రి మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో మూడో రోజు రాజశ్యామల అమ్మవారు వైష్ణవీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. శంఖు చక్ర గదా పద్మాలను చేతపట్టి భక్తులను అనుగ్రహించారు. వైష్ణవీ దేవి అవతారానికి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి, స్వాత్మానందేంద్ర స్వామి హారతులిచ్చి పూజలు చేశారు. మరోపక్క పీఠ ప్రాంగణంలో యజ్ఞ యాగాదులు కొనసాగుతున్నాయి.

**విశాఖ శారదాపీఠాన్ని సందర్శించిన రక్షణ శాఖ సలహాదారు**

కేంద్ర రక్షణ శాఖ సైంటిఫిక్ అడ్వయిజర్, డీఆర్‌డీఓ పూర్వపు ఛైర్మన్ సతీష్ రెడ్డి విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శిం చారు. శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పీఠ ప్రాంగణంలోని దేవతామూర్తుల ఆలయాలను దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి, స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివార్లను కలిసి ఆశీస్సులు

(మిగతా 2లో)

## కన్నుల పండువగా చండికాదేవి ఉత్సవాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎంవీపీ కోలనీ సెక్టార్-4లో వేంచేసియున్న చండికామాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. నిత్యం వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.

వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా ఈ ఆలయాన్ని సందర్శిస్తున్నారు. విశాఖ శ్రీ శారదాపీఠం స్వామీజీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారిని కమిటీ సభ్యులు ఆలయ సందర్శనార్థం ఆహ్వానించగా వారు అక్టోబరు 2వ తేదీ సాయంత్రం విచ్చేసేందుకు సమ్మతించారు.

బుధవారం సాయంత్రం విశ్వహిందూ పరిషత్ నాయకులు అమ్మవారిని దర్శించుకొని ఆలయ మర్యాదలు స్వీకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పొట్టి రమణ, ఉపాధ్యక్షులు శ్రీహరిరాజు, కన్వీనర్ రామమోహనరావు తదితరులు వీరిని స్వాగతించి దర్శనం చేయించి అనంతరం నృత్య ప్రదర్శన చేసే బాలికలను పరిచయం చేశారు. ఈ నాయకులు కళాకారిణులను ఆశీర్వదించారు.



## (మొదటి పేజీ తరువాయిలు)

### ఆర్ఐఎన్ఎల్ 40వ వార్షిక సర్వసభ్య సమావేశం

సాధించడానికి అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇకముందు భవిష్యత్తులో కూడా ఆర్ఐఎన్ఎల్ కు వారందరూ తమ సహాయ సహకారాలను అందిం చాలని శ్రీ అతుల్ భట్ కోరారు.

దేబ్ కళ్యాణ్ మొహంతి, డైరెక్టర్ (వాణిజ్య), కె.కె.ఘోష్, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్), ఎకె సక్సేనా, డైరెక్టర్ (ఆపరేషన్స్) మరియు డాక్టర్ సీతా సిన్హా, ఇండిపెండెంట్ డైరెక్టర్, మరియు చైర్మన్, నామినేషన్ రెమ్యూనరేషన్ ఎథిక్స్/హెచ్ఆర్ కమిటీ, ఘనశ్యాం సింగ్, ఇండిపెండెంట్ డైరెక్టర్ & చైర్మన్, స్టేక్ హెూల్డర్స్ రిలేషన్షిప్, ఇన్వెస్టర్స్ గ్రీవెన్స్ అండ్ ప్రాజెక్ట్ రివ్యూ కమిటీ మరియు శ్రీ నరేష్ చంద్ర గెల్లి, ఎం/ఎస్ గ్రాంధి & కో. చార్టర్డ్ అకౌంటెంట్లు, స్టాట్యూటరీ ఆడిటర్లు ఎజిఎంకి హాజరయ్యారు.

సునీల్ కుమార్ హిరానీ, ఇండిపెండెంట్ డైరెక్టర్ & ఆడిట్ కమిటీ చైర్మన్ మరియు ఎం/ఎస్ వినోద్ కొఠారి & కో., కంపెనీ సెక్రటరీలు, కోల్‌కతా సెక్రటేరియల్ ఆడిటర్లు వర్చ్యువల్ మోడ్ లో ఏజీఎంకి హాజరయ్యారు. ఆర్ఐఎన్ఎల్ యొక్క కంపెనీ వ్యవహారాల విభాగం సమావేశం యొక్క కార్యకలాపాలను సమన్వయం చేసింది.

### 108 సేవలపై కృష్ణబాబు సమీక్ష

వాహనాలు బఫర్ స్టాకు పెట్టుకోవాలని ఆదేశించారు. పనిచేయని వాహనాల విషయంలో ఎందుకు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని అడిగారు. 748 వాహనాల్లో 164 వాహనాలకు ట్రాకింగ్ లేకపోతే ఎవరు బాధ్యత వహించాలని ప్రశ్నించారు. వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ లేకపోడం దారుణమన్నారు. పనిచేయని, పాత వాహనాల విషయంలో నోడల్ ఆఫీసర్ పర్యవేక్షణ ఏదీ అని ప్రశ్నించారు. 104 వాహనాల జిపిఎస్ ఎలా పనిచేస్తోందని ఆరా తీశారు. ట్రాకింగ్ సరిగా లేకపోవడంపట్ల 104 టెక్నికల్ హెడ్ పై సీరియస్ అయ్యారు.

వాహనాల జిపిఎస్, జియో ఫేసింగ్ విధానాన్ని మెరుగుపర్చుకోవాలన్నారు.చేతకాకపోతే రీటెండర్ కు వెళ్లాలని వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్టు సిఇవోకు ఆదేశాలు ఇచ్చారు. జీపీఎస్ లేకపోతే ఏ వాహనం ఏ గ్రామానికి ఎప్పుడెళ్తోందో ఎలా తెలుస్తుందన్నారు. రెండు వారాల్లో మెరుగుపర్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

### పైడిమాంబ సిరిమాను చెట్టుకు పూజలు

చెందాలని ఆకాంక్షించారు. గత 37 సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో తాను పాల్గొంటున్నానని చెప్పారు. మంత్రి బొత్స సత్యనారాయణ సూచనలకు అనుగుణంగా, అమ్మవారి సిరిమానోత్సవాన్ని ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలుగా అమ్మవారి సిరిమానోత్సవాన్ని భక్తులు నేరుగా తిలకించలేకపోయారని, ఈ ఏడాది అందరినీ ఉత్సవానికి అనుమతించనున్నట్లు ప్రకటించారు. కలెక్టర్ ఎ. సూర్యకుమారి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎంమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, మాజీ ఎంమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఆలయ ఈఓ కిషోర్, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

### వైష్ణవీ దేవి అవతారంలో రాజశ్యామల అమ్మవారు

అందుకున్నారు. ఈ సందర్భంగా రాజశ్యామలా అమ్మవారి విశిష్టతను పీఠాధిపతులు వివరించగా రక్షణ శాఖ సైంటిఫిక్ అడ్వయిజర్ సతీష్‌రెడ్డి ఆసక్తిగా విన్నారు. పూర్వకాలంలో యుద్ధాలకు వెళ్లేటప్పుడు అమ్మవారిని రాజులు ఆరాధించిన విధానాలను తద్వారా సాధించిన ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రక్షణ శాఖ సీనియర్ సైంటిస్ట్ చంద్రశేఖర్ కూడా విశాఖ శారదాపీఠాన్ని సందర్శించారు.

## అతి త్వరలోనే విశాఖ రైల్వే జోన్ ప్రారంభమౌతుంది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ కేంద్రంగా అతిత్వరలోనే రైల్వే జోన్ ప్రారంభం అవుతుందని,బీజేపీ ప్రభుత్వం దీనికి కట్టుబడి వుందని,ఈ విషయంలో వస్తున్న వ్యతిరేక ప్రచారం, ప్రకటనలు అవాస్తవమని ఉత్తరాంధ్ర ఎంఎల్సి పివిఎస్ మాధవ్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ లో ఎటువంటి వివాదాలు లేవని,

క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, ఇన్ ప్రిన్స్ పల్ పని కూడా జరుగుతోందని స్పష్టంచేశారు.

రైల్వే జోన్ అతి కష్టమైన విషయం అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం రైల్వే జోన్ పనులు శరవేగంగా జరుగుతుంటే పత్రికల్లో రైల్వే జోన్ రాదని వార్తలు రావడం విచారకరమని పేర్కొన్నారు.

కేంద్ర రైల్వే మంత్రి స్వయంగా రైల్వే జోన్ గురించి చెప్పారు అంటే సంబంధించిన మంత్రి చెప్పిన తరువాత కూడా,రైల్వే జోన్ రాదని పత్రికల్లో రావడం అంటే ఎవరు ఈ సమాచారం ఇచ్చారో చెప్పాలని మాధవ్ డిమాండ్ చేశారు.

## నావికాదళ అధికారులను కలిసిన రాజాబాబు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ పి రాజాబాబు నావికాదళ వెస్టర్న్ కమాండ్ అధికారి, చీఫ్ వెస్టర్న్ కమాండ్ అధికారులను విశాఖ నావికాదళం కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వారిరువురు నావికాదళం పరిధిలో ఉన్న గెడ్డలలో పూడికల తొలగింపు తదితర అంశాలపై చర్చించారు.

# వేగవంతంగా టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్లు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** గృహ లబ్ధిదారులు పేరిట రిజిస్ట్రేషన్ లు వేగవంతం చెప్పడతామణి ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు.అధికారిక పర్యటనలో భాగముగా అంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు,వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు ఏలూరు శాసన సభ్యులు ఆళ్ళ నాని ఆహ్వానం మేరకు వారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం మరియు దుస్సాలు వాతొ ఘనముగా సత్కరించటం జరిగింది. స్థానిక శాసన సభ్యులు ఆళ్ళ నాని ఛైర్మన్ ని అభినందించడం జరిగింది. స్థానిక శాసన సభ్యులు ఆళ్ళ నాని ఏ.పి.టిడ్కో ఇంజనీర్ల బృందంతో కలిసి ఏలూరులో నిర్మాణం చేపట్టినట్టువంటి 2208 వై.ఎస్.ఆర్ జగనన్న నగర్ జి ప్లస్ త్రీ గ ృ వ ా న వ ం ం దా య ా ల న ం పర్యటించడంతో పాటుగా పలు అంశాలపై సూచనలు సలహాలు సంభందిత అధికారులకు ఇవ్వడం జరిగింది, అదేవిధముగా టిడ్కో గృహ లబ్ధిదారులకు ఈ రాబోయే నెలలో ఇళు ృ అందజేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయుటకు చేయవలసిన బ్యాంక్ ల ద్వారా కల్పించవలసిన ఋణ సదుపాయం మొత్తము వీలైనంత త్వరగా లబ్ధిదారుల పేరిట పూర్తి చెయ్యాలని మునిసిపల్ కమిషనర్ కి ఆదేశాలు ఇవ్వటం జరిగింది.ఇండ్లతో పాటు మౌళిక సదుపాయలైన వాటర్ సప్లై, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, గ్రీనరీ ఏర్పాటు చేస్తూ చక్కటి పర్యావరణములో ఇళ్ళు అందజేసే విధముగా కార్యాచరణను రూపొందించాలని వారం రోజుల్లో పై పనులు ప్రారంభిచాలని అధికారులకు తెలపడమైనది.అనంతరం వివిధ కెటగిరీలలో నిర్మాణంలో ఉన్నటువంటి 2208 ఇళ్లలో రాబోయే నెలలో సుమారుగా 1000 ఇళ్ళు త్వరితగతిన పూర్తి చేసి వాటిని లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా వేగవంతం చెయ్యాలని ఈ విషయమై వివిధ శాఖల అధికారులు అందరూ కలిసి సమిష్టిగా కృషిచేసి ప్రభుత్వ ఆశయములో భాగస్వాములు కావాలని అధికారులను కొరడమైనది.రాష్ట్రం మొత్తము మీద 2.62 లక్షల పైగా గృహాలకు రిజిస్ట్రేషన్ ఫీజు అనేది లబ్ధిదారుల పై భారం 800 వందల కోట్ల రూపాయలు పూర్తిగా ప్రభుత్వమే భరిస్తూ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తున్న నేపధ్యంలో ముఖ్యమంత్రి వై.యెస్.జగన్ మోహన్ రెడ్డి కి పలు ప్రాంతాల పర్యటనలో టిడ్కో లబ్ధిదారులు కేవలం రూపాయికి 300 చదరపు అడుగుల ఇళ్ళు మరియు రిజిస్ట్రేషన్ ఛార్జ్ లు కూడా పూర్తి ఉచితంగా అందజేస్తున్నారని తెలపడమైనది.

పర్యావరణం పరిరక్షణలో భాగముగా ఏ.పి.టిడ్కో గృహ సమదాయలలో బయో ఫెన్సింగ్ విధానములో వన్ మిలియన్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులకు తెలియజేయడం జరిగింది.పైన తెలిపిన ఈ కార్యక్రమంలో టిడ్కో చీఫ్ ఇంజనీర్ గోపాల కృష్ణ రెడ్డి సూపరెంటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాసరావు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్.శ్రీ.స్వామి నాయుడు మునిసిపల్ కమీషనర్ వారి బృందం బ్యాంకింగ్ కోఆర్డినేటర్ సుందరరావు జగదీశ్ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ , సి.ఎల్.టి.సి , కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్జీలు తీసుకునేటప్పుడు ఆదరం చూపండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ, మౌలిక వసతులకు సంబంధించి అర్జీలను ఆప్యాయంగా తీసుకొని పరిష్కరించాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్, 39వ వార్డు పరిధిలోని ఉడ్ యార్డ్ వీధి, తారకరామా నగర్, చిలక పేట, సీ-హార్స్ టిడ్కో ఇళ్ళ ప్రాంతం, ఎంఎస్ఎఫ్-4 తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాధిక్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సీ-హార్స్ వద్ద సచివాలయ కార్యదర్శులనుద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల వద్దకే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాలనే మంచి ఉద్దేశ్యంతో వార్డు సచివాలయ వ్యవస్థను స్థాపించి అందులో కార్యదర్శులగా మిమ్ముల్ని నియమించారని, అటువంటి సచివాలయ వ్యవస్థను నిర్వీర్యపరచకుండా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి వారి ఇంటి వద్దకే అందించారన్నారు. తమ వద్దకు ఏ పని మీదనైనా, ఎవ్వరు వచ్చినా వారిని ఆప్యాయంగా పలకరించి, చిరునవ్వుతో వారి అర్జీలను పరిష్కరించిన నాడు ప్రభుత్వానికి, ఉద్యోగులుగా మీకు ప్రజల నుండి మన్ననలు పొందవచ్చని సూచంచారు. వార్డు సచివాలయ కార్యదర్శులు యూజర్ చార్జీలు, ఇంటి పన్నులు, నీటి చార్జీలపై ప్రజలకు అవగాహన కల్పించి వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారు. తదుపరి టిడ్కో హౌసింగ్ ను సందర్శించి, ఇక్కడ ఇంకా 10 శాతం మౌలిక వసతుల పనులు కల్పించవలసి ఉన్నందున లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా ఆ పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎఫ్-4 లో చెత్త అధికంగా వుందని, ఏ రోజు చెత్తను ఆ రోజే కాపులుప్పాడ డంపింగు యార్డుకు తరలించాలని, మిగిలిన చెత్తను స్పెషల్ డ్రైవ్ పెట్టి తరలించాలన్నారు. అలాగే పాడిన డస్ట్ బిన్లకు మరమ్మత్తులు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వార్డులో ఉన్న ప్రైమరీ స్కూళ్ళలో మరుగుదొడ్ల మరమ్మత్తులు, డైనింగ్ హాలు, మురుగు పోయే మార్గం, వాచ్ మెన్, కుర్చీలు, బల్లలు, మొదలైనవి ఏర్పాటుచేయాలని, చిలకపేటలో కాలువలకు మరమ్మత్తులు చేపట్టాలని కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వి సన్యాసి రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి,, జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, కార్యనిర్వాహక ఇంజినీరు రమణ మూర్తి, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 9. 10 తేదీలలో సినీ, లలిత సంగీతం పోటీలు

విజయనగరం, సెప్టెంబర్ 28బీ విజయనగరం ఉత్సవాల్లో భాగంగా జిల్లాకు చెందిన గాయకులకు సినీ, లలిత సంగీత పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి ఒక ప్రకటన లో తెలిపారు. అక్టోబర్ 9,10 తేదీలలో ఆర్.టి.సి బస్సు స్టాండ్ ఎదురుగా నున్న రెవిన్యూ కళ్యాణ మండపం నందు జరుగు ఈ పోటీలలో 15 నుండి 45 సంవత్సరముల వయసు గల స్త్రీ పురుషులు అర్హులని తెలిపారు. ఆసక్తి గలవారు తమ దరఖాస్తులను కలెక్టరేట్ లో నున్న జిల్లా సమాచార పౌర సంబ్బంధాల శాఖ కార్యాలయానికి నేరుగా గానీ diprovizianagaram@gmail.com మెయిల్ ద్వారా గానీ పంపవచ్చని తెలిపారు. దరఖాస్తుదారు తమ బయో డేటా , చిరునామా, మొబైల్ నెంబర్ తదితర వివరాలను పూరించి దరఖాస్తులను మెయిల్ కు లేదా నేరుగా అందజేయవచ్చని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు తో పాటు ప్రవేశ రుసుముగా 100 రూపాయలను చెల్లించ వలసి ఉంటుందని తెలిపారు. రుసుమును నేరుగా లేదా నగదు రూపం లో గానీ 9618188624 నారాయణ రావు కు ఫోన్ పే ద్వారా చెల్లించి స్క్రీన్ షాట్ ను పెట్టవలసి ఉంటుందని స్పష్టం చేసారు. దరఖాస్తులను సెప్టెంబర్ 30 వ తేదీ లోగా అందేలా పంపాలన్నారు. పోటీలలో పాల్గొనే వారికీ ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు మేమెంటో, సర్టిఫికేట్ లను అందజేయడం జరుగుతుందన్నారు. అస్లీల సాహిత్యం ఉన్న పాటలు నిషిద్ధమని, పాల్గొనే వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్లను అందిస్తామని తెలిపారు. మిగిలిన వివరాలకు 9121215263 మొబైల్ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

శాస్త్రీయ సంగీత పోటీలను కూడా ఇదే వేదిక వద్ద 9,10 తేదీలలో నిర్వహిస్తున్నామని, ఈ విభాగానికి చెందిన దరఖాస్తులను ఇంచార్జ్ అధికారి అయిన జిల్లా ఆడిట్ ఆఫీసర్ కార్యాలయానికి అందించాలని తెలిపారు.

## పార్వతీపురంలో భగత్ సింగ్ 115వ జయంతి

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** భగత్ సింగ్ 115 వ జయంతి సందర్భంగా బుధవారం పార్వతీపురం స్థానిక గిరిజన సామాజిక భవనంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్య అతిధిగా ప్రముఖ కవి, రచయిత గంటేడ గౌరినాయుడు, పార్వతీపురం జిల్లా కేంద్ర ఆసుపత్రి రక్తనిది కేంద్రం వైద్య సిబ్బంది డాక్టర్ వినోద్ కుమార్, ఎస్ఎఫ్ఐ, జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు డి. పండు, పి. రాజశేఖర్, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ఎం. వెంకటరమణ, జిల్లా నాయకులు ఎస్. భాస్కరరావు పాల్గొన్నారు. మొదటగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా గంటేడ గౌరినాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్ పోరాటం దేశ చరిత్రకే ఆదర్శమని, ఎన్నో మహత్కర పోరాటాల ఆశయాలకు భగత్ సింగ్ ఒక నిలయమని, ఉద్యమకారుల పోరాటాలకు భగత్ సింగ్ స్ఫూర్తి అని అన్నారు. దేశం కోసం అతి చిన్న వయసులో తన ప్రాణాలను తృణప్రయంగా అంకితం చేసిన వ్యక్తి భగత్ అని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చట్టసభలలో ప్రజల యొక్క ధ్వని వినిపించుటకై పార్లమెంటులో బాంబులు వేసి నిర్భయంగా వాణిని వినిపించిన ధైర్య శీలి భగత్ సింగ్ అని, క్షమాభిక్ష కన్నా ప్రాణభిక్ష కైన వెనకాడబోనని చిరునవ్వుతో రక్తం ధారపోసి ఉరికంబం ఎక్కిన భగత్ సింగ్ స్ఫూర్తితో 115 సంవత్సరాల తర్వాత ఈనాటి యువకులు రక్తాన్ని దానం చెయ్యడం అమోఘమని, అటువంటి యువకులకు శిరసు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ప్రతి యువతకు జీవితంలో అనేక ఆశయాలు లక్ష్యాలుగా ఉంటాయని వాటి సాధనలో ఎదురవుతున్న ఆటంకాలను పెద్ద మహామారి గా భావించి నూతిలో కప్పల్లా జీవిస్తున్నారని అటువంటి యువత భగత్ సింగ్ జీవితం, పోరాటం, త్యాగం స్ఫూర్తి ఆదర్శంగా స్వీకరించాలని అన్నారు. బతికున్న భగత్ సింగ్ అన్న మరణిస్తున్న భగత్ సింగ్ ఈ దేశానికి చాలా ప్రమాదం అన్న మాటలతో నిజమైన వారసులుగా నిలవాలని సభలో కోరారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది వినోద్ కుమార్ మాట్లాడుతూ కరోనా సమయంలో ఆక్సిజన్ ఎంత కీలకమో నేటి తరంలో రక్తం అంతే కీలకమని అన్నారు. పౌష్టికాహార లోపం వల్ల అనారోగ్యాల వల్ల గర్భిణీ స్త్రీలు రక్తం లేమితో బాధపడుతున్నారని అటువంటి వారికి రక్తాన్ని దానం చేయడం అంటే మరో ప్రాణాన్ని కాపాడినట్లేనని ప్రతి యువత రక్తదానంలో స్వచ్ఛందంగా పాల్గొవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు సి.హెచ్.సింహాచలం కె.రాజు, కె.భాస్కర్ వరుణ్, ఉమామహేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### పంచాంగం

గురువారం 29-9-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వీయుజ మాసం

తిథి : చవితి రా. 12.07
నక్షత్రం : విశాఖ తె. 05.12
వర్జ్యం : ఉ. 11.18 ల 12.51 వ




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.
సెల్ : 9440537607


## రైల్వేజోన్ రాదనడం అబద్ధపు ప్రచారం



విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి ఎంపి జివిఎల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్ రావడం తథ్యమని, దానికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, గత పార్లమెంటు సమావేశాల్లో కూడా తను అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖమంత్రి తన సమాధానం ద్వారా ఈ విషయాన్ని ధృవీకరించారని తెలియచేశారు.. ఈరోజు ఉదయం కూడా తాను కేంద్ర రైల్వే బోర్డు ఛైర్మన్ వి కె త్రిపాఠీ గారితో మాట్లాడానని ఆయన కూడా పత్రికలలో వచ్చిన వార్తలలో నిజం లేదని ,రైల్వే జోన్ ప్రక్రియ యధాతధంగా కొనసాగుతున్నదని,కాబట్టి ప్రజలు విశాఖ రైల్వే జోన్ పై వచ్చిన పుకార్లను నమ్మవద్దని ఎంపి జివిఎల్ కోరారు.

## నేడు విజయనగరం రానున్న మంత్రి బొత్స

**విజయనగరం:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ జిల్లా పర్యటన నిమిత్తం 29వ తేదీన రాత్రి జిల్లాకు వస్తున్నారు. విద్యా శాఖ మంత్రి 29వ తేదీ రాత్రి 8-00 గంటలకు నగరంలోని తన నివాసానికి చేరుకుంటారు. 30న ఉదయం 10 గంటలకు మెరక ముడిదాం మండలం గర్భాం లో గ్రామ సచివాలయం, వెల్ నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రం నూతన భవనాలను ప్రారంభిస్తారు.

మధ్యాహ్నం 3 గంటలకు చీపురుపల్లి మండలం నిమ్మలవలసలో గ్రామ సచివాలయం, వెల్ నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రం నూతన భవనాలను ప్రారంభిస్తారు.

## 27 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదు

**తాడేపల్లి:** అసెంబ్లీ ఎన్నికలకు వైసీపీ ఎమ్మెల్యేలను జగన్ సిద్ధం చేస్తున్నాడు. మొత్తం సీట్లలో పాగా వేయాలన్న పథకంలో భాగంగా ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలతో జగన్ సమావేశమై చర్చించారు. వాడివేడిగా సాగిన ఈ సమావేశంలో 27 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని ఖరాకండితంగా చెప్పారని, పనితీరు మార్చుకోని ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇచ్చేది లేదని చెప్పినట్లు సమాచారం. నేతల పనితీరుపై ఐప్యాక్ ఇచ్చిన నివేదికపై జగన్ సమీక్షించారు.వైసీపీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తల సమావేశం కొద్ది సేపటి క్రితం ముగిసింది. గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని సమీక్షించిన పార్టీ అధినేత జగన్.. 27 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని చెప్పినట్లు తెలుస్తున్నది. వారి పేర్లను కూడా ప్రస్తావించినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. ఐప్యాక్ ఇచ్చిన ప్రోగ్రేస్ రిపోర్ట్ ఆధారంగా వారికి క్లాస్ తీసుకున్నట్లు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి మరీ వారు చేస్తున్న తప్పిదాలను బయటకు వెల్లడిస్తున్నారని నాయకులు చెప్తున్నారు. ఇదే సమయంలో ఎందుకలా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు పలువురకి ఇలా చేయొచ్చు కదా అంటూ దశ దిశ చేసినట్లు సమాచారం.గతంలో చెప్పినట్లుగా 175 సీట్ల టార్గెట్ రీచ్ అయ్యేందుకు ప్రతీ ఒక్కరూ నడుం వంచాలని జగన్ సూచించినట్లు నేతల ద్వారా తెలుస్తున్నది. ఎమ్మెల్యేలు కొందరు గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని తమాషాగా తీసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. పార్టీ కార్యక్రమాలను మొక్కుబడిగా చేస్తున్న వారిని పేరుపేరునా చెప్తూ వీరంతా తమ పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారంట. ఈ సమావేశం దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగింది. వచ్చే నవంబర్‌లో మరోసారి సమీక్ష జరుపుతానని, అప్పటిలోగా పనితీరు మెరుగుపర్చుకోవాలని ఒక రకంగా హెచ్చరిక చేసినట్లుగా పార్టీ నేతల ద్వారా తెలుస్తున్నది.

# విశాఖ రైల్వే జోన్‌పై అసెంబ్లీ ప్రత్యేక తీర్మానం చేయాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుకై తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ఈ మేరకు నేడు జగదాంబ కూడలి వద్ద సిపిఎం పార్టీ నిరసన ధర్నా చేపట్టింది. ధర్నానుద్దేశించి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర విభజన చట్ట హమీ ప్రకారం విశాఖ కేంద్రంగా ప్రత్యేక జోన్ ఏర్పాటు చేయడం తప్పనిసరన్నారు. 2019లో దేశ ప్రధాని మోడీ గారే స్వయంగా రైల్వేజోన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అధికారిని ఏర్పాటు చేసారు.

నిన్న న్యూఢిల్లీలో హెూంమంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు సాధ్యం కాదని ప్రకటించారు. ఇది విశాఖ. ఉత్తరాంధ్ర ప్రజలను మోసగించడం, రాష్ట్రానికి ద్రోహం చేయడం తప్ప మరొకటి కాదు. దేశంలో అత్యంత ఆదాయం సమకూరుస్తున్న డివిజన్లలో వాల్తేర్ రైల్వే డివిజన్ ఒకటి. సాలీనా సుమారు 8,500కోట్ల రూ.లు ఆదాయం సమకూరుస్తోంది. దీనిని విశాఖ నుండి రాయఘడకు తరలించడానికి నిర్ణయించారు. ఇంతకన్నా ద్రోహం మరొకటి వుండదు. రాష్ట్ర ప్రభుత్వం




వెంటనే స్పందించాలి. రాష్ట్ర అసెంబ్లీని సమావేశపరచి జోన్ ఏర్పాటుపై తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు తెలుగు దేశం, జనసేనలు కూడా రాజకీయ వైషమ్యాలను ప్రక్కన పెట్టి రాష్ట్ర ప్రయోజనాల కోసం నిలవాలి. అధికార, ప్రతిపక్షాలు ఐక్యంగా కేంద్ర బిజెపిపై పోరాడి కేంద్ర బిజెపి ద్రోహాన్ని అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు.

సిపిఎం విశాఖజిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు విశాఖ, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాలవాంచ.దీని కోసం దీర్ఘకాలంగా ఉద్యమాలు చేస్తున్నాము. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేసి, ఇపుడు సాధ్యం కాదని కేంద్ర బిజెపి ప్రజలను వంచించడానికి పూనుకుంది. ఎట్టి పరిస్థితుల్లోను ప్రజలు దీనిని అడ్డుకుంటారు. విశాఖ బిజెపి ఎఎల్‌సి పివిఎస్ మాధవ్, రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరశింహారావులతో పాటు ఈ రాష్ట్ర బిజెపి ప్రజా ప్రతినిధులు కేంద్రాన్ని నిలదీసి ప్రజల పక్షాన నిలవాలి.

రైల్వే జోన్, వాల్తేర్ డివిజన్ కొనసాగించే చర్యలు చేపట్టాలి. లేని పక్షంలో తమ పదవులకు రాజీనామా చేయాలి. వీరితోపాటు అధికారో ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులు ఉత్తరాంధ్రకు కేంద్రం చేస్తున్న ద్రోహంపై ఐక్యంగా పోరాడాలి. కేంద్రంపై ఒత్తిడి తేవాలి. విశాఖ ఉత్తరాంధ్ర ప్రజల ప్రయోజనాలు కాపాడాలని డిమాండ్ చేసారు. విశాఖ, ఉత్తరాంధ్ర అభివృద్ధిని వాంచించే సంఘాలు, వ్యక్తలు శక్తలు రైల్వేజోన్ వాల్తేర్ డివిజన్ రక్షణకు ఉద్యమించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి కుమార్, సిపిఎం జగదాంబ, మద్దిలపాలెం, అక్కయ్యపాలెం, జోన్ కార్యదర్శులు ఎం. సుబ్బారావు, వి.క్రిష్ణారావు, యుఎస్‌ఎన్. రాజు, నగర నాయకులు ఎల్‌జె నాయుడు, ఆర్.లక్ష్మణమూర్తి, వై.రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజాధి రాజ వాహనంపై వెంకన్న తిరువీధి సేవ



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామం లో గరుడాద్రి పర్వతం పై వేంచేసి వున్న కల్కి శ్రీ వెంకటేశ్వర స్వామి వారు ఆలయం లో వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా 3వ రోజు బుధవారం ఉదయం స్వామి వారికి రాజాధి రాజ వాహనం పై తిరువీధి సేవ నిర్వహించారు దీనిలో భాగంగా నిత్య కార్యక్రమం లు పూర్తి చేసి బాల భోగ నివేదన లు విశేషహెూమము లు అనంతరం శ్రీ సుదర్శన్ పెరుమాళ్ళ వారిని పల్లకిలో చేసి ఆలయం లో ను గ్రామం లోను బలిహారణం అనంతరం నీరాజన మంత్ర పుష్పాలు సత్తుముర్రై తీర్ధ ఘోష్టి పూర్తి చేసిన తరువాత శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వార్లకు తిరువీధి సేవ నిర్వహించడం జరిగింది అని ప్రధాన అర్చకులు వరప్రసాదచార్యులు తెలియజేసారు. సాయంత్రం నిత్య కార్యక్రమంలో గోదాదేవి అమ్మవారి సన్నిధిలో కుంకుమ అర్చన అనంతరం హంస వాహనం పై స్వామి తిరువీధి సేవ జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో దేవస్థానం సిబ్బంది అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేర్లు మార్చడమే వైసిపీ చేస్తున్న అభివృద్ధా

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** కూల్చడం తప్ప నిర్మించడం చేతకాని జగన్ రెడ్డికి ఇప్పుడు గత ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులకు పేర్లు మార్చి మీ కటుంబ సభ్యుల పేర్లు పెట్టుకోవడమే మీరు చేస్తున్న అభివృద్ధా? అని తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు ప్రశ్నించారు.

నియోజకవర్గం స్థాయి రిలే నిరాహార దీక్షను భీమిలి చిన్న బజార్ ఎన్టీఆర్ జంక్షన్లో కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నర ఏళ్లలో ఎక్కడైనా ఎటువంటి అభివృద్ధి అయినా చేశారా..? అని అడిగారు. కూల్చడం తోనే మొదలుపెట్టిన జగన్ రెడ్డి పరిపాలన ఇప్పుడు గత తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి పథకాలకు పేర్లు మార్చుకొనే నీచ స్థితికి దిగజారారని అన్నారు. పేర్లు మార్చి స్టిక్కర్లు అంటించుకోవడమేనా మీరు చేసిన అభివృద్ధి అని అన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నాలుమూలలా వ్యాపింప చేసిన ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు పేరుమీద ఉన్న ఆరోగ్య యూనివర్సిటీకి మీ తండ్రి పేరు పెట్టుకొని దిగజారుడు రాజకీయాలకు నాంది పలికావని జగన్ రెడ్డిని నిలదీసి ప్రశ్నించారు. పెద్దలను గౌరవించడం చేతకాని దద్దమ్మలు కాబట్టి ఇలాంటి నీచమైన పనులకు శ్రీకారం చుట్టారని అన్నారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు మాట్లాడుతూ హెల్త్



యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయం తెలుగువారి ఆత్మ గౌరవాన్ని అవమానం చేయడమేనని అన్నారు. ఇలాంటి పేర్లు మార్చుకుంటూ పోతే ఎన్నో ప్రభుత్వాలు వస్తాయి వచ్చిన ప్రతీ ప్రభుత్వం అదే పనిలో ఉంటాయని ఇది సరైన నిర్ణయం కాదని అన్నారు. డచ్ వారి పాలన నుండి నేటివరకు ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. మీలెక్కన చూస్తుంటే విశాఖ కెజిహెచ్ కి కూడా మీతాత పేరో, ముత్తాత పేరో పెట్టే పనిలో ఉన్నారేమోనని గంటా నూకరాజు ఎద్దేవా చేసారు. భీమిలి నియోజకవర్గం పరిశీలకులు బోనిల అప్పారావు మాట్లాడుతూ ఎన్టీఆర్ కి ఎదుగుగు కుమారులు ఉన్నారని, ఏ ఒక్కరూ ఎటువంటి అవినీతి కేసులో కూడా చిన్న మచ్చ లేకుండా బ్రతికారని అది నందమూరి తారక రామారావు కుటుంబం నైజమని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఒక కొడుకు ఉన్నాడని 11 చార్జ్ షీట్లో ముద్దాయిగా ఉండి, 16 నెలలు జైలు శిక్ష అనుభవించావని అలాంటి నీవు ఎన్టీఆర్ కుటుంబం కోసం మాట్లాడటం సరికాదని అన్నారు. విశాఖ పార్లమెంట్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి డి. ఏ.ఎన్. రాజు మాట్లాడుతూ జగన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇచ్చారని ఆ ఒక్క



ఛాన్స్ కే ప్రజలు బెంబేలెత్తి పోతున్నారని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చిన సందర్భంగా అన్ని వర్గాల నుండి, చివరకు సొంత చెల్లెలు నుండి వ్యతిరేకత వచ్చినా జగన్ రెడ్డిలో మార్పు రాలేదని అన్నారు. జగన్ రెడ్డి తక్షణం పేరు మార్పు జీవో ను వెనక్కి తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, మాజీ జెడ్పిటిసిలు శరగడ అప్పారావు, కశిరెడ్డి దామోదరం, సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, గోడి అరుణ, 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్, పద్మనాభం అధ్యక్షులు కోరాడ రమణ వానపల్లి సత్య మొల్లి లక్ష్మణ వి. అప్పల రాజు 1,2 వార్డు అధ్యక్షులు తమ్మీన సూరిబాబు బడిగంటి నీలకంఠం 4 వార్డ్అధ్యక్షులు పాసి నరిసింగ్రావు, పాసీ కుమారు, సదా గరికన కింగ్, పెంటపిల్లి యోగి, గండిబోయిన పొలరాజు మారోజు సంజీవ్ కుమార్ కనకల అప్పల నాయుడు, కంచర్ల కామేష్ కొక్కిరి అప్పన్న తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రూ.19.10 లక్షలతో తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నగర మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వార్డులలో మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె 4వ జోన్, 32వ వార్డు పరిధిలోని కెఎన్ఆర్ వీధి జన్మభూమి రోడ్డు నందు జివిఎంసి నిధులతో రూ.19.10 లక్షల అంచనా వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రతి వార్డును అంచెలంచెలుగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని, ఇప్పటికే వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాల తో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేటర్ వినతి మేరకు ఈ వార్డు లో మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డికి విశాఖపై ఎంతో ప్రేమ ఉందని, ఆయన సారథ్యంలో నగరం మరింత అభివృద్ధి చెందుతుందని, ఇప్పటికే నగరానికి ఎన్నో ఐటీ కంపెనీలు వస్తున్నాయని తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి డి. వి. రమణమూర్తి, అసిస్టెంట్ ఇంజనీర్ పార్వతి, సచివాలయం సెక్రటరీలు, వైఎస్ఆర్ సిపి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సివిల్ న్యాయవాదిగా మరుపిళ్ల చిన్నయ్యపాత్రుడు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమునిపట్నం లొ గల జూనియర్ సివిల్ జడ్జిల పరిధిలో ప్రభుత్వం తరపున సివిల్ కేసులను వాదించుటకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆనందపురం మండలం పెద్దిపాలెం నకు చెందిన సీనియర్ న్యాయవాది మరుపిళ్ల చిన్నయ్య పాత్రుడు ని 3సంవత్సరాల కాలమునకు నియమించినారు. వీరు ఇదివరలో భీమిలి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగానూ, మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా కుడా పనిచేసిన అనుభవమున్న న్యాయవాది. వీరి నియామకమునకు హర్షం తెలియజేస్తూ ఈ రోజున భీమిలి బార్ అసోసియేషన్ హాల్ లొ బార్ అసోసియేషన్ సభ్యులు చిన్నయ్య పాత్రుడుని ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలొ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.సుందర్ సింగ్, సెక్రటరీ పప్పు భరద్వాజ్, ట్రజరర్ , సీనియర్ న్యాయవాదులు పి.వెంకటేశ్వరరావు, కరుణాకర్, కె .ఎస్. ఎమ్.సుధాకర్ లతో పాటు న్యాయవాదులు మురళీకృష్ణ,వసంత,సురేష్ రెడ్డి, టి.శ్రీనివాస్ సి. హెచ్..సతీష్ లతో పాటు న్యాయ వాద సభ్యులు పాల్గొని వారిని సత్కరించారు.

## నూకాంబిక ఆలయంలో ఘనంగా గణపతి హెూమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలు సందర్భంగా బుధవారం, రేజేటి సీతారామాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి (పచ్చి మోదుగులు, గరికితో) గణపతి హెూమం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఊంజల్ సేవ కూడాఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో అన్నదాన విరాళ దాతలు గంట రఘు, కోరుబిల్లి ప్రసాద్, గ్రంధి గణేష్ దంపతులు. భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయాలు నవ్య ఆవిష్కరణలకు వేదికలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశ్వవిద్యాలయాలు నవ్య ఆవిష్కరణలకు వేదికలుగా నిలుస్తాయని భారత రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు డాక్టర్ జి.సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఆయన విద్యార్థులనుద్దేశించి ఆత్మనిర్భర్ భారత్ అంశంపై ప్రసంగించారు. దేశం ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలంటే మనం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలలో పనిచేయడం ఎంతో అవసరమన్నారు. యువత నూతన ఆలోచనలతో వస్తే ప్రోత్సహించడానికి, తగిన ఆర్థిక సహకారం అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.డిఆర్‌డిఓ దేశ వ్యాప్తంగా విభిన్న శాస్త్ర అంశాలలో 10 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తోందన్నారు. దేశ రక్షణ రంగానికి ఉపయుక్తంగా పనిచేసే స్టార్టప్, ఎంఎస్‌ఎంఈ, ఇంక్యుబేషన్‌లకు రూ 50కోట్ల వరకు ఆర్థిక సహకారం అందించే అవకాశం ఉందన్నారు. అదే విధంగా తయారు చేసిన ఉత్పత్తులను డిఆర్‌డిలో ప్రయోగశాలల్లో పరీక్షించే అవకాశం ఉందన్నారు. కోవిడ్ విపత్తు సమయంలో దేశీయంగా కేవలం నాలుగు నెలల కాలంలో 60 వేల వెంటిలేటర్లను సిద్ధం చేసామన్నారు. తేజస్ ఫైర్ క్రాఫ్టులు, అర్జున్‌ట్యాంక్‌లు, ఎయిర్‌క్రాఫ్ట్ కారియర్ ఐఎన్ఎస్ విక్రాంత్, ఆర్టిలరీ గన్ వంటివి దేశీయంగా తయారు చేసినవేనన్నారు. ఎవ్వరిపైనా ఆధారపడకుండా,స్వయం శక్తితో ఎదగడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.2016లో దేశంలో 471 స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని, నేడను 75 వేలకుపైగా స్టార్టప్‌లు ఉన్నాయన్నారు. విద్యాసంస్థలు, పరిశ్రమల అనుసంధానం, సమన్వయం గణనీయంగా పెరిగాయన్నారు. గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో భారతీయ విద్యాసంస్థలు ముందుంటున్నాయన్నారు. ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థల్లో చదవుకున్న అధికశాతం మంది విద్యార్థులు నేడు మన దేశంలో స్థిరపడం జరుగుతోందన్నారు. గతంలో కేవలం ఐటి, ఐటిసి రంగాలలో అత్యధిక శాతం మంది పనిచేసేవారని, నేడు విభిన్న రంగాలలో యువత పనిచేయడం జరుగుతోందన్నారు.

గతంలో రక్షణ రంగంలో అధికంగా దిగుమతులు ఉండేవని, నేడు పరిస్థితి పూర్తిగా మార్పు చెంది ఎగుమతులు చేసే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. భారతీయ సాంకేతిక శక్తిని ప్రపంచానికి చాటామన్నారు. యువతనేడు విలువైన సంపదగా నిలుస్తోందన్నారు.

ముందుగా ఏయూ జియో ఇంజనీరింగ్ విభాగం విద్యార్థుల డ్రోన్ సర్వే మ్యాపింగ్ -నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని సతీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏయూ విద్యార్థులు స్వయంగా డ్రోన్‌లను తయారు చేయాలని, ఎక్కువ గాలులను తట్టుకునే విధంగా వీటి రూపకల్పన జరగాలని సూచించారు. స్తానికంగా భౌగోళిక సమస్యలకు పరిష్కారాలను అందించే విధంగా సాంకేతికతను అభివృద్ధిపరచాలన్నారు. డిఆర్‌డిఓతో కలసి పనిచేయాలన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిమాట్లాడుతూ నేడు దేశీయంగా తయారు చేస్తున్న ఉత్పత్తులు ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచుతున్నాయన్నారు. వెలకట్టలేని విలువైన సంపదగా భారతీయ విద్యార్థులు నిలుస్తారన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్‌కు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఏయూలో ఏర్పాటుచేస్తున్న టెక్, ఫార్మ, మెరైన్, ఫుడ్ స్టార్టప్, ఇంక్యుబేషన్‌ల వివరాలు తెలియజేశారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పేరి శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్స్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఎస్.కె భట్టి, కె.విశ్వేస్వర రావు, టి.శోభశ్రీ, వి.విజయలక్ష్మి, డీన్‌లు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు సతీష్ రెడ్డి సమాధానాలిచ్చారు. అనంతరం వర్సిటీ తరపున సతీష్ రెడ్డిని సత్కరించారు.

## గాయత్రీ దేవి అవతారంలో శతకం పట్టు కనకదుర్గమ్మ అమ్మవారు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో గవరపాలెం శతకం పట్టు లో వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా బుధవారం అమ్మవారికి శ్రీ గాయత్రీ దేవి దుర్గాదేవి అలంకారం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజలు. అభిషేకాలు నిర్వహించారు. భవానీ మాల ధారణ భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల్లో ఊరేగించారు.ఈ కార్యక్రమంలో.కర్రి సన్యాశినాయుడు ఉత్సవ కమిటీ ఛైర్మన్ కర్రీ సన్యాసినాయుడుఆలయ వ్యవస్థాపకులు పివి రమణ ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడుపాలకవర్గ సభ్యులు,ఆలయ ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

# ఈ పాలు తాగితే.. ప్రశాంతంగా నిద్రపడుతుంది..!



ఈ రోజుల్లో నిద్రలేమి పెద్ద సమస్యగా మారింది. ఉద్యోగం.. పనులు.. మానసిక ఇబ్బందులు, ఒత్తిడి కారణంగా చాలామంది సరిగ్గా నిద్రపట్టక సమస్య ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉంటే.. రాత్రుళ్లు సినిమాలు, వెబ్‌సిరీస్‌లు చూసుకుంటూ యంగ్ జనరేషన్ నిద్ర పాడుచేసుకుంటున్నారు. రోజంతా టీ, కాఫీ తాగే వారు, ఆల్కహాల్, స్మోకింగ్ అలవాటున్న వ్యక్తులు కూడా హాయిగా నిద్ర పోలేకపోతున్నారు. నిద్రలేమిని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. నిద్రలేమితో బాధపడేవాళ్లలో ఆత్మవిశ్వాసం లోపించడం, డిప్రెషన్, ఆందోళన, కోపం, అతిగా తినడం, గందరగోళం.. వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. దీర్ఘకాలికంగా నిద్రలేమితో బాధపడేవారు స్థూలకాయం బారిన పడే ప్రమాదం ఉంది. దీర్ఘకాలిక నిద్రలేమి వల్ల హైబీపీ, టైప్-2 డయాబెటిస్, గుండెజబ్బులు, పక్షవాతం, మూర్ఛ వంటి తీవ్ర సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. నిద్రలేమి కారణంగా రోగనిరోధక వ్యవస్థ బలహీనమై రకరకాల ఇన్ఫెక్షన్లు సోకుతాయి. నిద్రలేమి సమస్యతో బాధపడేవారు.. లైఫ్‌స్టైల్‌లో మార్పులు చేసుకుని, డైట్‌లో కొన్ని యాడ్ చేసుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు.

రాత్రి నిద్రపట్టకపోతే.. మెడికేటెడ్ పాలు ఔషదంలా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. మెడికేటెడ్ పాలు తయారు చేయడానికి 1 గ్లాసు పాలలో 1/4 టీస్పూన్ జాజికాయ పొడి, చిటికెడు పసుపు, చిటికెడు యాలకుల పొడి వేసుకోలవాలి. ఆ పాలను ఐదు నిమిషాలు మరిగించాలి. దీన్ని ఫిల్టర్ చేసి నిద్రపోయే ముందు తాగితే నిద్ర బాగా పడుతుంది. ప్రతి రోజూ ఈ పాలు తాగితే.. నిద్రలేమి సమస్య పారిపోతుంది.

**బాదం..** రాత్రి పడుకునే ముందు నానబెట్టిన బాదం తింటే హాయిగా నిద్రపడుతుందట. బాదంలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. మెగ్నీషియం కండరాలు రిలాక్స్ అవ్వడానికి సహాయపడుతుంది. దీంతో చక్కగా నిద్రపడుతుంది. బాదంలో ఉండే మెలటోనిన్ హార్మోన్ బాడీ క్లాక్ నియంత్రిస్తుంది. నిద్ర సమయం కాగానే.. మీ శరీరాన్ని నిద్రకు సిద్ధం చేస్తుంది. నిద్రకు సమయమైందని శరీరానికి సూచిస్తుంది. బాదంపప్పులో ట్రిప్టోఫాన్ కూడా ఉంటుంది, ఇది సహజమైన నిద్రను ప్రేరేపిస్తుంది.

**అరటిపండు** : అరటిపండులో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి కండరాలకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. అందుకే మీరు ఒత్తిడికి గురైనప్పుడల్లా అరటిపండు తినాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒత్తిడి కారణంగానూ నిద్రలేమి సమస్య వస్తుంది. అరటిపండ్లలోని విటమిన్ బీ6 మీ శరీరంలోని మెలటోనిన్ స్థాయిలను పెంచుతుంది, ఇది నిద్రను ప్రేరేపించడంలో మరింత సహాయపడుతుంది. అరటిపండులో కార్బ్ పుష్కలంగా ఉంటాయి, ఇది నిద్రకు మంచిదని నిపుణులు అంటారు.

**చిలగడదుంప** : చిలగడదుంపలోనూ పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మీరు ప్రశాంతంగా నిద్రపోవడానికి ఉపయోగపడతాయి. చిలగడదుంపలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇది నిద్రలేమి సమస్యను నివారించడానికి బాగా ఉపయోగపడుతుంది. మీరు రాత్రి భోజనంలో చిలగడదుంప తీసుకుంటే మంచిది. చిలగడదుంపను ఉడకబెట్టడం, రుచికరమైన వంటలు చేసుకుని తింటే మీ నిద్రకు మంచిది.

**వాల్ నట్స్** : మెదడుపై ప్రభావం చూపే ఆహార పదార్థాల్లో వాల్ నట్స్ ఒకటి. ఇందులో ఉండే మెలటోనిన్ హాయిగా నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. చెర్రీస్ కూడా నిద్ర బాగా పట్టడానికి ఉపయోగపడుతుంది. రాత్రి పడుకునే ముందు చెర్రీలను తింటే నిద్రాభంగం లేకుండా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

కంటి నిండా నిద్రపోవాలంటే ఓట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో ఉండే విటమిన్స్, మినరల్స్, అమినో యాసిడ్స్, మెలటోనిన్ మొదడును ప్రశాంతంగా ఉంచి నిద్ర బాగా పట్టేలా చేస్తుంది.

**సెరోటోనిన్ ఆహారం తీసుకోండి..** మెలటోనిస్ ఉత్పత్తి చేయడానికి సెరోటోనిస్ చాలా కీలకం. చక్కని నిద్రకు మెలటోనిస్ హార్మన్ కీలక పాత్ర పోషిస్తుంది. సెరోటోనిన్ ఉన్న ఆహారం తీసుకుంటే నిద్ర బాగా పడుతుండి. ఇది మరీ ఎక్కువ తీసుకున్నా నిద్ర ఆటంకం కలుగుతుంది. ఓట్స్, నట్స్, గుడ్లు, టోఫూ, సాల్మన్ చేపలు తింటే సెరోటోనిన్ మన శరీరానికి అందుతుంది. అమినో యాసిడ్ ఉన్న ఆహారాలు.. సెరోటోనిన్ ఉత్పత్తికి ఉపయోగపడతాయి.

**స్నానం చేయండి..** రోజంతా ఇంటా, బయటా పనితో శరీరం, మనసు అలసిపోతాయి. దీన్నుంచి బయటపడాలంటే గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే చాలు. శారీరకంగానే కాకుండా, మానసికంగానూ రిలీఫ్‌గా అనిపిస్తుంది. ఇది హాయిగా నిద్రపట్టేలా చేస్తుంది. ఒత్తిడిని దూరం చేయడానికి ప్రాణాయామం చేయడమూ మంచిదే.

**ఈ ఆసనాలు ప్రాక్టీస్ చేయండి..** సమస్యకు చెక్ పెట్టడానికి.. యోగాసనాలు సమర్థవంతంగా పనిచేస్తాయని నిపుణులు అంటున్నారు. యోగాలో నిద్రలేమి సమస్యకు పరిష్కారం ఉంది. యోగాసనాలు ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయులను తగ్గించడంలో, పీనియల్ గ్రంథి పనితీరును మెరుగుపరచడంలో, జీవక్రియను మెరుగుపరచడంలో సమర్థవంతంగా పని చేస్తాయి. బాలాసనం, ఉత్తానాసనం, శవాసనం, భద్రాసనం వంటి ఆసనాలు ప్రాక్టీస్ చేస్తే నిద్రలేమి దూరం అవుతుంది.

**ఎసెన్షియల్ ఆయిల్స్..** నిద్ర ప్రశాంతంగా పట్టడానికి ఎసెన్షియల్ ఆయిల్స్ హెల్ప్ అవుతాయి. సంపెంగ నూనె, ఫ్రాంకిన్‌సెన్స్, బెంజోన్ ఎస్సెన్షియల్, గంధంనూనె నిద్రలేమి సమస్యను దూరం చేస్తాయి. ఇవి వాసన చూసినా, స్నానం చేసే నీటిలో రెండు చుక్కలు వేసుకుని చేసినా, పడక గదిలో ఈ నూనెలు ఓ గిన్నెలో వేసి ఉంచితే.. నిద్ర చక్కగా పడుతుంది.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి..** రోజా ఒకే సమయానికి నిద్రపోవడం, నిద్రలేవడం చేస్తుండాలి. ఇలా చేస్తుండడం వల్ల హ్యాపీగా నిద్ర పోవచ్చు.

నిద్రకు ముందు కాఫీ, టీలు తాగకూడదు. ఇలా చేయడం వల్ల నిద్రభంగం కలగొచ్చు.

నిద్రపోయే ముందు ప్రశాంతమైన వాతావరణాన్ని క్రియేట్ చేసుకోండి.

కొంతమంది నిద్రపట్టడం లేదని ఆల్కహాల్ తీసుకుంటుంటారు. ఇలా చేయడం వల్ల అన్ని మరిచిపోయి నిద్రపోవచ్చని భావిస్తారు. కానీ, ఇలా చేయడం వల్ల సమస్య ఎక్కువ అవుతుందని తగ్గదు.

నిద్రపోయే ముందు ముఖ్యంగా త్వరగా జీర్ణం కానీ ఆహార పదార్థాలను తీసుకోకూడదు. దీనివల్ల జీర్ణ వ్యవస్థలో ఇబ్బందులు ఎదురవుతాయి. జీర్ణ సమస్యలు వస్తే రాత్రి మేల్కోవాల్సి వస్తుంది.

నిద్రపోయే ముందు ఫోన్లు వాడొద్దు. ఫోన్ నుంచి వచ్చే బ్లూ రేస్ మీ నిద్ర క్వాలిటీని దెబ్బతీస్తాయి.

పగటిపూట ఎక్కువసేపు నిద్రపోవద్దు.

## దసరా నవరాత్రుల్లో ఉపవాసంలో ఇవి చేసుకుని తినండి



నవరాత్రుల్లో చాలా మంది ఉపవాసం ఉంటారు. ఆ సమయంలో ఎంత మంచి ఆహారం తీసుకుంటే నీరసం తగ్గుతుంది. అందుకే ఆ సమయంలో ఈజీగా, రుచిగా అనిపించే రెసిపీలు ఏంటి.

**రాజ్‌గిరా ఆలు బోండా..**

బంగాళదుపం స్టఫింగ్ కోసం, 3 మీడియం సైజ్ ఆలుగడ్డలు ఉడకబెట్టినవి, పావు టీ స్పూన్ నల్లమిరియాల పొడి, 8 నుండి 10 జీడిపప్పుల తరుగు, అల్లం, పచ్చిమిర్చి పేస్ట్, 2 టీస్పూన్ల ఎండుద్రాక్ష, అర టీస్పూన్ నిమ్మరం లేదా ఆంచూర్ పొడి, రాతి ఉప్పు.

**పిండికోసం..**

1 కప్పు ఉసిరి పిండి(రాజ్‌గిరి పిండి) సూపర్ మార్కెట్‌లో దొరుకుతుంది.

అరటీస్పూన్ జీలకర్ర, సరిపడా నీరు, ఉప్పు, ఫ్రై చేయడానికి సరిపడా నూనె.

**తయారీ విధానం..**

3 మీడియం బంగాళదుంపలు ఉడకబెట్టండి. బంగాళాదుంపలు వేడిగా ఉన్నప్పుడే పై తొక్కు తీసి ఫోర్క్‌తో వాటిని మెత్తగా చేయాలి. ఇందులో అర టీస్పూన్ నల్ల మిరియాల పొడి, 8 నుండి 10 జీడిపప్పు, 2 టీ స్పూన్ల ఎండు ద్రాక్ష వేసి, ఉప్పు కూడా వేసి కలపండి. అరటీస్పూన్ యాలకుల పొడి, దానిమ్మ పొడి వేయండి. వీటిని బాగా కలపండి. ఈ పిండిని మీడియం సైజ్ బాల్స్ తయారు చేయండి. వాటి టిక్కీలా చేయండి.

పిండి కోసం

1 కప్పు ఉసిరిపిండి, అరటీస్పూన్ జీలకర్ర, ఉప్పు కలిపి కొద్ది కొద్దిగా నీరు పోస్తూ కలపండి. ఈ పిండిని బజ్జీ పిండిలా కలపండి.

ఇప్పుడు కడాయిలో నూనె వేసి వేడి చేయండి. బంగాళాదుంప మిశ్రమం తీసుకుని అది పిండిలో ముంచి నూనెలో వేయండి. మీడియం మంటపై కాసేపే వేయించండి. ఆలు బోండా గోల్డెన్ బ్రౌన్ రంగులోకి వచ్చే వరకూ వేయించండి. వీటిని కొబ్బరి చట్నీతో తింటే చాలా బావుంటాయి.

**మఖానా రబ్రీ..**

**కావాల్సిన పదార్థాలు..**

ఫుల్ క్రీమ్ మిల్క్ -3 కప్పులు, కేసర్ కొద్దిగా, చక్కెర 4 టేబుల్ స్పూన్లు, బాదం పప్పులు 8 నుంచి 10, పిస్తాపప్పులు 5 నుంచి 6, ఎండు ద్రాక్ష 5 నుంచి 6, యాలకుల పొడి అరటీస్పూన్, మఖానా 2 కప్పులు.

**తయారీ విధానం**

ఓ మందపాటి గిన్నెలో ఫుల్ క్రీమ్ పాలు తీసుకుని మరిగించాలి. అవి సగానికి అయ్యే వరకూ కలుపుతూ మరిగిస్తూనే ఉండాలి. ఆ తర్వాత పంచదార, కేసర్ వేయండి. బాగా కలపండి. దగ్గరికి రబ్డీలా అవ్వాలి. అప్పుడు మంటని ఆపేసి చల్లారనివ్వండి. తర్వాత డ్రై ఫ్రూట్స్ వేయండి. రబ్డీ తయారైంది..

ఇప్పుడు మరో మందపాటి గిన్నె తీసుకుని అందులో 2 టీ స్పూన్ల నెయ్యి వేసి 2 కప్పుల మఖానాని కరకరలాడే వరకు వేయించండి. మఖానా మాడిపోకుండా దోరగా వేయించండి.ఇప్పుడు వీటిని రబ్డీలోకి వేయండి. రబ్డీ చల్లారక డ్రై ఫ్రూట్స్‌తో గార్నిష్ చేసి అరగంట ముందు ఫ్రిజ్‌లో పెట్టండి. ఇంకేంటి అరగంట తర్వాత ఆరగించడమే.

**బీట్‌రూట్ కట్‌లెట్స్..**

1 పెద్ద బీట్రూట్ పొట్టు తీసి తురిమి పెట్టుకోవాలి.

2 మీడియం బంగాళాదుంపులు ఉడికించి పొట్టు గుజ్జులా చేయాలి.

1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్, 1 టేబుల్ స్పూన్ అల్లం పేస్ట్, 1 లేదా 2 తాజా పచ్చిమిర్చి తరుగు, అర టీస్పూన్ జీలకర్ర, అర స్పూన్ గరం మసాలా, ముప్పావు కప్పు జీడిపప్పు సన్నగా తరగాలి. రుచికి సరిపడా ఉప్పు.

**తయారీ పద్ధతి..**

పాన్‌లో ఆలీవ్ ఆయిల్ వేడి చేసి అందులో జీరా వేయండి. జీలకర్ర చిటపటలాడాక అల్లం పేస్ట్ వేయించి కాసేపటికి బీట్ రూట్ తురుము, ఉప్పుని వేయండి. బీట్‌రూట్ కొద్దిగా ఫ్రై అయ్యేవరకూ వేయించండి. ఇప్పుడు బంగాళాదుంపు గుజ్జు, పచ్చిమిర్చి, గరం మసాలా, ఉప్పు వేసి వేయించండి.

ఇప్పుడు మంట ఆర్పేసి మిశ్రమాన్ని గోరువెచ్చగా అయ్యేవరకూ ఉంచండి.

మీ అరచేతుల్లోకి పిండిని తీసి వాటిని కట్‌లెట్‌లా చేయండి.

జీడిపప్పుని తురుములా చేసి ఓ ప్లేట్‌లో వేయండి.

ఇప్పుడు టిక్కీలను జీడిపప్పు అంటుకునేలా నొక్కండి. తర్వాత ఓ పాన్‌లో నూనె వేసి తయారైన టిక్కీలను గోల్డెన్ బ్రౌన్ రంగులోకి వచ్చేవరకూ వేయించండి.

ఫ్రై అయిన టిక్కీలను పేపర్ నాప్‌కిన్‌పై వేయండి

వీటిని చట్నీతో వేడిగా సర్వ్ చేయండి.

# ఆరోగ్యకరమైన ఆహారం గుండెను రక్షిస్తుంది



ఆరోగ్య సంరక్షణ ఎప్పుడూ మన బాహ్య శరీరాన్ని రక్షించడం మాత్రమే కాదు. ఆరోగ్య సంరక్షణ అంటే ఎల్లప్పుడూ మన శరీరం లోపల మరియు వెలుపల ఉన్న అన్ని అవయవాలకు ఆరోగ్యాన్ని అందించే రకమైన రక్షణ అని అర్థం. కానీ ఈ పరిస్థితిలో మనం గుండె ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ వహించాలి.

కణాలకు ఆక్సిజన్ మరియు పోషకాలను పంపిణీ చేసే మరియు వ్యర్థ పదార్థాలను తొలగించే అతి ముఖ్యమైన అవయవాలలో గుండె ఒకటి. హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి మనము ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని జరుపుకుంటాము. ఈ రోజుల్లో యువతలో గుండె సంబంధిత వ్యాధులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దానిని నివారించేందుకు మనం జాగ్రత్తలు తీసుకోవాలి. మన ఆహారపు అలవాట్లలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా వ్యాధిని కొంత వరకు అరికట్టవచ్చు. తెలుసుకోవలసిన కొన్ని విషయాలు ఇక్కడ ఉన్నాయి.

యువతలో గుండెపోటు భారతీయ యువకులలో గుండెపోటుకు కారణమేమిటో అర్థం చేసుకోవడం ముఖ్యం. యువకులలో గుండెపోటుకు కొన్ని కారణాలు క్రింద ఉన్నాయి. మంచి జీవనశైలి అలవాట్లను ముందుగా గమనించాలి. ఇది హృదయనాళ ప్రమాద కారకాలు మరియు చివరికి గుండె జబ్బుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

పొగ త్రాగరాదు పొగాకును సాధ్యమైనంత వరకు ఏ రూపంలోనైనా ఉపయోగించకుండా ఉండటం మీ ఆరోగ్యానికి మీరు చేయగలిగిన ఉత్తమమైన వాటిలో ఒకటి. పొగాకు వాడకం మిమ్మల్ని అనారోగ్యానికి గురి చేస్తుంది మరియు పరిస్థితులను మరింత దిగజార్చుతుంది. ఇది మిమ్మల్ని శాశ్వతంగా అనారోగ్యానికి గురిచేసి ఆయుష్షను తగ్గించే చెడు అలవాటు అనడంలో సందేహం లేదు. ఇది తరచుగా గుండె జబ్బులకు ప్రధాన కారణమని చెబుతారు.

వ్యాయామం మరియు శారీరక శ్రమ గుండె జబ్బులు మరియు అనేక ఇతర వ్యాధులు మరియు పరిస్థితులను నివారించడానికి గొప్ప మార్గాలు, కానీ మన వయస్సులో, మనలో చాలామంది తక్కువ చురుకుగా ఉంటారు. అందువల్ల, అటువంటి పరిస్థితులలో చాలా జాగ్రత్తగా ఉండాలి. రోజూ వ్యాయామం చేసేలా చూసుకోండి. ఇది వ్యాధి పరిస్థితులను తొలగిస్తుంది మరియు శరీరం నుండి వ్యాధిని నిర్మూలిస్తుంది.

రెగ్యులర్ ఫిజికల్ యాక్టివిటీ మీ ఆరోగ్యానికి మీరు చేయగలిగిన ఉత్తమమైన వాటిలో ఒకటి. ఇది గుండె జబ్బులు, మధుమేహం, గుండెపోటు, అధిక రక్తపోటు, బోలు ఎముకల వ్యాధి మరియు కొన్ని క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది మరియు ఇది ఒత్తిడిని నిర్వహించడానికి, నిద్రను మెరుగుపరచడానికి, మానసిక స్థితిని మెరుగుపరచడానికి మరియు బరువును నిర్వహించడానికి సహాయపడుతుంది. కానీ అధిక వ్యాయామం కూడా జాగ్రత్త వహించాలి. కాకపోతే సాధారణ వ్యాయామం వల్ల సమస్యలు రాకూడదు.

వారానికి ఐదు రోజులు 30 నిమిషాల చురుకైన నడక ఉత్తమం. ఏదైనా వ్యాయామం చాలా జాగ్రత్తగా చేయాలి. వ్యాయామం మరియు శారీరక శ్రమ శరీరానికి మంచిది, అయితే నిశ్చల జీవనశైలి దీనికి విరుద్ధంగా ఉంటుంది. ఇది తరచుగా అధిక బరువు మరియు అనేక దీర్ఘకాలిక వ్యాధులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని పెంచుతుంది. యాక్టివ్‌గా ఉండటానికి ప్రయత్నించడమే ముఖ్య విషయం. లేకపోతే, మీరు సమస్యలు లేకుండా కొనసాగవచ్చు.

ఆరోగ్యకరమైన ఆహారం పట్ల శ్రద్ధ వహించండి కొలెస్ట్రాల్, కొవ్వుల రకాలు మరియు నిర్దిష్ట విటమిన్లు మరియు ఖనిజాలు తినేటప్పుడు మొదట చూడవలసిన విషయాలు. ఆహారం మరియు గుండె జబ్బుల మధ్య సంబంధంపై అనేక రకాల అధ్యయనాలు నిర్వహించబడ్డాయి. కానీ మనం దీనిని గుండె-ఆరోగ్యకరమైన ఆహారంతో సరిచేయవచ్చు. భ్రాంతులు మరియు భ్రమలతో పాటుగా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కొందరిలో తరచుగా ఉంటుంది.

# తెల్ల జుట్టు మరియు గుండె జబ్బుల మధ్య లింక్ ఉందా? పరిశోధన ఏం చెబుతోంది?



ఈ రోజుల్లో గుండెపోటు లేదా గుండె సంబంధిత సమస్యలు ఎక్కువగా ప్రజల మరణానికి దారితీస్తున్నాయి. అనారోగ్యకరమైన జీవనశైలి దీనికి ప్రధాన కారణం అయితే, అర్థం కాని కారణాలు చాలా ఉన్నాయి. ఇప్పుడు పరిశోధకులు గుండె జబ్బులకు సంబంధించిన కొత్త అంశాన్ని కనుగొన్నారు, ఇది చాలా మందిని ఆశ్చర్యపరిచింది.

అదేంటంటే, గుండె జబ్బులకు సంబంధించిన అంశం తెల్ల జుట్టు..! అవును, వృద్ధాప్యంతో జుట్టు నెరిసిపోవడం సహజం, కానీ కొంతమందిలో అసాధారణమైన వయసులో జుట్టు తెల్లగా లేదా నెరిసిపోతుంది. అయితే, ఈ అకాల జుట్టు నెరసిపోవడం వల్ల పురుషుల్లో గుండె జబ్బులు లేదా గుండె సంబంధిత సమస్యల ముప్పు పెరుగుతుందని ఒక అధ్యయనం కనుగొంది.

గుండె జబ్బులు మరియు తెల్ల జుట్టు: పరిశోధన ఏమి చెబుతుంది? యూరోపియన్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీ నిర్వహించిన ఒక అధ్యయనంలో పురుషులలో బట్టతల మరియు చిన్న వయస్సులోనే జుట్టు ఊబకాయం కంటే గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుందని కనుగొన్నారు. అంటే అకాల గ్రే హెయిర్ వచ్చే వారికి గుండె సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ.

**పరిశోధన అంటే ఏమిటి?**: గుండె జబ్బులు మరియు బూడిద జుట్టుకు సంబంధించి యూరోపియన్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీ ఒక అధ్యయనం నిర్వహించింది. ఈ పరిశోధన కోసం, 42 నుండి 64 సంవత్సరాల వయస్సు గల 545 మంది వయోజన పురుషులు చేర్చబడ్డారు. ఫలితాల ప్రకారం, గుండె సమస్యల లక్షణాలతో ఉన్న వయోజన పురుషులలో దాదాపు 80 శాతం మందికి బూడిద లేదా తెల్లటి జుట్టు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, అతనికి తెల్ల జుట్టు ఉంటే, అతనికి గుండె సమస్య ఉందని దీని అర్థం కాదు. ఇది మీ ఆరోగ్యంలో ఏదో సమస్య ఉందని సూచిస్తుంది. కాబట్టి ఈ వెంట్రుకలు నెరిసిపోవడానికి కింది లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించడం మంచిది.

గుండె జబ్బులు లేదా గుండె సమస్య యొక్క సాధ్యమైన లక్షణాలు: ఛాతి నొప్పి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది క్రమరహిత హృదయ స్పందన వికారం, అజీర్ణం, గుండెల్లో మంట లేదా కడుపు నొప్పి తలతిరగడం లేదా తేలికైనట్లు అనిపిస్తుంది అలసట విపరీతమైన చెమట గురక గొంతు లేదా దవడ నొప్పి దగ్గు శరీరం ఎడమ వైపు నొప్పి వాపు కాళ్ళు, పాదాలు మరియు మోకాలు జుట్టు ఊడుట కొన్నిసార్లు, గుండె జబ్బులు ఎటువంటి లక్షణాలను చూపించవు. అలాంటి వ్యక్తికి గుండెపోటు వచ్చే వరకు నిర్ధారణ జరగదు. కాబట్టి, లక్షణాలు కనిపిస్తే, వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించడం మంచిది. దీనివల్ల భవిష్యత్తులో జరిగే విపత్తులను అరికట్టవచ్చు.

చిన్న వయస్సులోనే తెల్ల జుట్టుకు కారణాలు: అకాల బూడిదకు సాధారణ కారణాలు ఒత్తిడి, జన్యుశాస్త్రం, థైరాయిడ్ రుగ్మతలు, విటమిన్ B12 లోపం, ధూమపానం మొదలైనవి. కాబట్టి మంచి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుంటే ఇలాంటి సమస్యలకు దూరంగా ఉండవచ్చు.


పరిష్కారం ఏమిటి?: 1. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం 2. వ్యాయామం 3. సరైన ఆహారం తీసుకోవడం 4. సరైన శరీర బరువును నిర్వహించడం 5. మితమైన మద్యపానం మరియు ధూమపానం నుండి దూరంగా ఉండండి.

# మీ డైట్‌లో ఆ పదార్థాలుంటే 60 వయస్సులో కూడా ఎముకలకు పటుత్వం

శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ఎముకలు బలంగా ఉండటం చాలా అవసరం. సాధారణంగా వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనమౌతుంటాయి. అయితే కొన్ని పదార్థాలు తీసుకుంటే 60లో కూడా ఎముకలు బలంగా ఉంటాయి..

మెరుగైన ఆరోగ్యం, బాడీ ఫిట్‌నెస్ చాలా అవసరం. ముఖ్యంగా ఎముకలు బలంగా ఉంటే ఆరోగ్యం ఉంటుంది. సాధారణంగా వయస్సు పెరిగేకొద్దీ శరీరంలోని ఎముకలు బలహీనమౌతుంటాయి. దీనికి కారణం కాల్షియం లోపం. అందుకే కాల్షియం తగినంతగా లభించే పదార్థాలు తరచూ తీసుకోవాలి. దీనివల్ల ఎముకలు బలంగా మారతాయి. ఎముకల పటిష్టత కోసం ఏం తినాలో చూద్దాం..

నువ్వుల్లో ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలకు బలాన్నిస్తాయి. రోజూ వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. అంతేకాకుండా బాడీ పెయిన్స్ వంటివి దూరమౌతాయి. వీటిని ఏ రూపంలోనైనా తీసుకోవచ్చు.



నట్స్, అంజీరలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ ఉంటాయి. ఇవి ఎముకల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజువారీ డైట్‌లో వీటిని చేర్చితే మంచి ఫలితాలుంటాయి. ఆకుకూరల్లో చాలా పోషక పదార్థాలుంటాయి. వీటివల్ల ఎముకలు పటిష్టంగా మారతాయి. తోటకూర, పాలకూరతో పాటు కాలిఫ్లవర్, బ్రోకలీ కూడా ఇందుకు దోహదపడతాయి.

ఇక బీన్స్ సేవించడం ఎముకలకు పటిష్టత ఇస్తుంది. బీన్స్‌లో మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్ వంటి పోషక పదార్థాలు మెండుగా ఉన్నాయి. బీన్స్‌ను మీ డైట్‌లో భాగంగా చేసుకుంటే ఎముకలు దీర్ఘకాలం పాటు ఆరోగ్యంగా ఉంటాయి. మీ వయస్సు 60కు చేరినా ఎముకల్లో పటుత్వం తగ్గదు.

# జిల్లాలో పర్యాటకం శోభిల్లాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పర్యాటకం శోభిల్లాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. జిల్లా పర్యాటక కౌన్సిల్ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో పర్యాటకం అభివృద్ధికి సమష్టి కృషి అవసరమని ఆయన చెప్పారు. పార్వతీపురం, సీతంపేట ఐటిడిఏల పరిధిలో ఎకో టూరిజం క్రింద గిరిజన ఒకటి, రెండు గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. పర్యాటకులు ఒక రోజు గ్రామంలో గడిపి గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకునే విధంగా ఉండాలని ఆయన అన్నారు. తోటపల్లి ప్రాజెక్ట్ వద్ద కన్వెన్షన్ సెంటర్, వ్యూ పాయింట్, ఫుడ్ కోర్టు ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని ఇందుకు పార్వతీపుం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, జలవనరుల శాఖ అధికారులతో సహా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. భవిష్యత్తులో వాటర్ స్పోర్ట్స్, రివర్ ఫ్రంట్ కాటేజీలు, ఫ్లోటింగ్ రెస్టారెంట్, బ్యాటరీ ట్రైన్ సౌకర్యం కల్పించి అధిక సంఖ్యలో పర్యాటకులను ఆకర్షించుటకు అవకాశాలు పరిశీలించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో పర్యాటక, జాతీయ రహదారి కలుపుతూ తూర్పు కనుమల కారిడార్ (ఈస్టర్న్ ఘాట్స్ కారిడార్) ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన సూచించారు. తద్వారా ఆర్థిక అభివృద్ధికి అవకాశాలు ఏర్పడతాయని, సామాన్య ప్రజల ఆదాయం వృద్ధి చెందగలదని ఆయన చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో రెండు నుండి ఐదు ఎకరాల స్థలంలో శిల్పారామం, బడ్జెట్ హోటల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలో టూరిజం కార్పొరేషన్ డివిజన్ (ఎకో టూరిజం) కార్యాలయం, డెప్యూటీఈఇ , ఏఇలతో కూడిన టూరిజం కార్పొరేషన్ ఇంజినీరింగ్ కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని



ఆయన ఆదేశించారు. పర్యాటక సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పార్వతీపురం మన్యం జిల్లా పర్యాటక విశేషాలు తెలియజేస్తూ వెబ్ సైట్ రూపొందించాలని, ఇతర ప్రధాన వెబ్ సైట్లుతో అనుసంధానం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డా.బి.నవ్య, జిల్లా గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారులు జె. శాంతీశ్వర రావు, జి.మురళి, మునిసిపల్ కమీషనర్ జె.రామ అప్పల నాయుడు, పర్యాటక అధికారి ఎన్. నారాయణ రావు, జిల్లా ఉద్యాన అధికారి కె.ఎస్.ఎన్.రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జట్టు సంస్థ వ్యవస్థాపకులు డా.పారినాయుడు తదితరులు పాల్గొన్నారు.



**నాలుగో రోజు:** అన్నపూర్ణదేవిగా అలంకారంలో భక్తులను అనుగ్రహించే పరా శక్తికి మినప గారెలు, మొక్కజొన్న వడలు కూడా నైవేద్యం పెడతారు.

# ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** గర్భిణీలను ఆరోగ్య సిబ్బంది సందర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.బి.జగన్నాథరావు ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో హెల్త్ ప్రోగ్రాం అధికారులతో మంగళ వారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సమావేశం నిర్వహించారు. అరోగ్య కార్యక్రమాలపై , క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది విధుల నిర్వహణ, వివరాల డేటా అప్లోడింగ్ మొదలగు అంశాలపై సమీక్ష నిర్వహించారు గర్భిణిలను తరచూ సందర్శించి వారి ఆరోగ్య నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు. మాతృ శిశు మరణాలు సంభవించకుండా చర్యలు చేపట్టుటకు అవస్యమన్నారు. ప్రసవ సమయం దగ్గరగా ఉన్న మహిళలను, అత్యవసర పరిస్థితుల్లో తరలించుటకు రవాణా తదితర సమస్యలు ఉన్న ప్రాంతాల గర్భిణీలను ముందుగా తరలించాలని ఆయన సూచించారు. అంటు వ్యాధులు, అంటు వ్యాధులు కాని వ్యాధుల (ఎన్ సి డి - సి డి) సర్వే చేపట్టి తగిన అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. చిన్న పిల్లల పూర్తి స్థాయి వ్యాధినిరోధక టీకా కార్యక్రమాలు, విద్యార్థుల స్క్రీనింగ్ అంశాలు మొదలగు వాటి డేటా సంబంధిత యాప్ లలో పూర్తి స్థాయి లో అప్లోడ్ అయ్యేలా ఎప్పటికప్పుడు పరిశీలించి , పర్యవేక్షణ చేయాలని తద్వారా క్షేత్ర స్థాయి లో అందుతుతున్న వైద్య సేవలను మరింత నిశితంగా పరిశీలించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు విజయమోహన్ , సి.హెచ్ విజయకుమార్ , టి.జగన్మోహన్, అనిల్ , సందీప్, డి పి ఒ లీలారాణి , డేటా అధికారి శంకర్ పాల్గొన్నారు.

# గిరిజన ఉత్పత్తులకు బ్రాండింగు, మార్కెట్ కల్పించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గిరిజనులు వన్ ధన్ వికాస్ కేంద్రాలు ద్వారా ఉత్పత్తిచేస్తున్న వస్తువులకు బ్రాండింగు కల్పించుట ద్వారా మార్కెటింగు అవకాశాలు మెరుగుపరచవచ్చునని జిల్లాకలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన చాంబరులో ఐ.టి.డి.ఎ. అధికారులతో గిరిజన ఉత్పత్తులు, మార్కెటింగు సదుపాయాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఉత్పత్తి అవుతున్న వెదురు, జీడిమామిడి, చింతపండు, పైనాపిల్, పసుపు, తృణధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసి అమ్ముట ద్వారా గిరిజనులకు లాభం చేకూర్చవచ్చునని తెలిపారు. ఉత్పత్తులకు పార్వతీపురం జిల్లాకు చెందినట్లుగా బ్యాండింగు ఇచ్చుట ద్వారా అమ్మకాలు పెంచవచ్చునని సూచించారు. పేకింగు, బ్రాండింగుతో డిజైన్ తయారుచేయాలన్నారు. ఆర్గానిక్ ఉత్పత్తులైన జీడిపప్పు, తృణదాన్యాలతో బిస్కెట్స్, తీపిపదార్థాలు తయారుచేసి మార్కెటింగు చేయాలన్నారు. గిరిజన ఉత్పత్తుల అమ్మకాలకు సీతంపేట, పార్వతీపురం, జి.ఎల్.పురంలలో రిటైల్ షాపులను ఏర్పాటు చేయాలన్నారు. క్వాలిటీ, పేకింగు బాగుండాలని తెలిపారు. జీడిపప్పు, బిస్కెట్ మార్కెటింగుకు బహుళజాతి సంస్థలు, విమానయాన సంస్థలతో మాట్లాడాలన్నారు. జాయింటు కలెక్టరు మరియు పార్వతీపురం ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి ఒ.ఆనంద్ మాట్లాడుతూ చింతపండు లాభదాయకంగా ఉందని, జీడి పండ్లు వృదాగా పోతున్నాయని, వాటితో కూడా ఉత్పత్తులకు గల అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

సీతంపేట ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి బి.నవ్య మాట్లాడుతూ జీడిపప్పు వ్యాపారం అభివృద్ధి చేయుటకు, దిగుబడి పెంచుటకు జీడి పిక్కలు ప్రాసెసింగు యూనిట్లకు ఆర్డరు పెట్టినట్లు తెలిపారు. వన్ ధన్ వికాస్ కేంద్రాలు ద్వారా ఉత్పత్తి చేస్తున్న పసుపు, అగరబత్తి మొదలైన ఉత్పత్తులను గూర్చి వివరించారు.ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు అధికారి వై.సత్యంనాయుడు, జిల్లా ఉద్యానశాఖ అధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** మహాత్మా జ్యోతిరావు పూలే కులవ్యవస్థకు వ్యతిరేకంగా స్థాపించిన సత్యశోధక్ సమాజ్ వారోత్సవాలు సందర్భంగా ఐదవ రోజు అనగా బుధవారం నాడు నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.అనంతరం యాట్ల మాట్లాడుతూ అనాడు మహాత్మా పూలే సతీమణి సావిత్రీ బాయి పూలే అప్పట్లో మహారాష్ట్ర లో ప్లేగు వ్యాధి సంభవించినపుడు రోగులను కన్నబిడ్డలు లాగానే సేవ చేసి ఆ వ్యాధి తోనే మరణించారు. ఆ మహనీయుల జ్ఞాపకార్థం నేడు రోగులకు డాక్టర్ ఎన్.ప్రశాంతి చేతులు మీదుగా పండ్లు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, సూదంశెట్టి గంగాధర్, యండమూరి సత్తిబాబు, నాయుడు ప్రసాద్, మేడి శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 3వ తేదీన దసరా ఉత్సవాలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** దసరా ఉత్సవాలు అక్టోబర్ 3వ తేదీన జిల్లాలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. జిల్లా పర్యాటక కౌన్సిల్ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా యంత్రాంగం తరపున ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి చేనేత వస్త్ర ప్రదర్శన - విక్రయం, గిరిజన సాంప్రదాయ వస్తువుల ప్రదర్శన, వన్ ధన్ కేంద్రాల ఉత్పత్తులు, సవర కళాకృతుల ప్రదర్శన, జీసీసి ఉత్పత్తులు, ఆప్కో, అటవీశాఖ, వెదురు ఉత్పత్తుల ప్రదర్శన, ఆహార పదార్థాల విక్రయ ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల ఆటవస్తువులు ఏర్పాటు, బాణసంచా తదితర కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆయన సూచించారు. 3వ తేదీ మధ్యాహ్నం నుండి కార్యక్రమం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఇందులో పాల్గొని ఉత్సవాలను దిగ్విజయం చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డా.బి.నవ్య, జిల్లా గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారులు జె. శాంతీశ్వర రావు, జి.మురళి, మునిసిపల్ కమీషనర్ జె.రామ అప్పల నాయుడు, పర్యాటక అధికారి ఎన్. నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సైనిక పాఠశాలలో వార్షిక క్రీడలు ప్రారంభం



**విజయనగరం:** సైనిక్ స్కూల్ కోరుకొండ యొక్క వార్షిక అథ్లెటిక్ మీట్ "జోష్" 2022ని ప్రిన్సిపాల్ కల్నల్ అరుణ్ ఎం కులకర్ణి 28 సెప్టెంబర్ 2022న ప్రారంభించారు.క్యాడెట్ల మార్చ్ పాస్ట్తో ఈవెంట్ ప్రారంభమైంది, తర్వాత స్కూల్ క్యాడెట్స్ స్పోర్ట్స్ కెప్టెన్ ఒలింపిక్ జ్యోతిని వెలిగించారు. 28 నుండి 30 సెప్టెంబర్ 2022 వరకు షెడ్యూల్ చేయబడిన వివిధ ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్లలో 24 మంది బాలికల క్యాడెట్లతో సహా మొత్తం 400 మంది క్యాడెట్లు ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు.

ప్రారంభోత్సవం సందర్భంగా బాలురు, బాలికలు, సిబ్బందికి వివిధ ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్లు నిర్వహించి విజేతలకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా మెడల్స్ అందజేశారు. క్యాడెట్లను ఉద్దేశించి ప్రిన్సిపాల్ తన ప్రసంగంలో, వివిధ ఈవెంట్లలో తమను తాము ప్రదర్శించడానికి అదనపు జోష్లో ఉంచాలని క్యాడెట్లందరికీ పిలుపునిచ్చారు. ప్రతి క్రీడాకారుడిలో ఇమిడిపోయే క్రీడల ప్రాముఖ్యత మరియు లక్షణాల గురించి కూడా ఆయన మాట్లాడారు.

క్యాడెట్ల తల్లిదండ్రులను అతిథులుగా ఆహ్వానించినప్పుడు ఈవెంట్ 4 అక్టోబర్ 2022న ముగుస్తుంది.


# ఈ సంవత్సరం దుర్గాదేవి ఏనుగుపై రాక..ఇది ఏఏ రాశుల వారికి శుభసూచకం..

నవరాత్రులు సెప్టెంబర్ 26 సోమవారం నుండి ప్రారంభమవుతాయి. ఇది హిందువులకు ముఖ్యమైన పండుగ. ఈ రోజులు చాలా శక్తివంతమైనవి మరియు ఆరాధనకు అనుకూలమైనవి మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ సమయంలో దుర్గా పూజను జరుపుకుంటారు. ఈ నవరాత్రిని శరద్ నవరాత్రి మరియు మహా నవరాత్రి అని కూడా అంటారు. ఈ ఏడాది సెప్టెంబర్ 26 నుంచి నవరాత్రులు జరుపుకోనున్నారు. ఈసారి దుర్గాదేవి ఏనుగుపై స్వారీ చేస్తుంది. ఇది ప్రతి ఒక్కరికి వివిధ మార్గాల్లో అదృష్టాన్ని తెస్తుంది.

ఈ సంవత్సరం రైతులకు మరియు వ్యవసాయానికి మంచి సంవత్సరం. దేశ ఆర్థిక ప్రగతి ఉంటుంది. విజయదశమి నాడు తల్లి చాముండేశ్వరి జంబూ సవారీ రూపంలో ఏనుగుపై విహరిస్తుంది. ఈ సంవత్సరం అనేక రాశుల వారికి మంచి ప్రయోజనాలు కలుగుతాయి. కాబట్టి ఏ రాశి వారికి చాలా ప్రయోజనాలు కలుగుతాయి. ఎవరికి పరిస్థితి సాధారణంగా ఉంది మరియు ఎవరు అప్రమత్తంగా ఉండాలో తెలుసుకుందాం.

మేషం: ఖర్చులపై నిఘా ఉంచండి మేషరాశికి ఈ కాలం మిశ్రమ ఫలవంతమైనది. నవరాత్రులలో మీరు కొన్ని పనులను జాగ్రత్తగా మరియు శ్రద్ధగా చేయాలని సలహా ఇస్తారు. విదేశీ కంపెనీలతో లేదా విదేశీ కంపెనీలలో పని చేసే వ్యక్తులతో మీ సంబంధం బాగుంటుంది. భవిష్యత్తులో గొప్ప ప్రయోజనాలను తెస్తుంది. అయితే, మీ ఖర్చులను జాగ్రత్తగా చూసుకోండి, లేకపోతే ఆర్థిక పరిస్థితి మరింత దిగజారవచ్చు. మాతాదేవి అనుగ్రహంతో ఆధ్యాత్మికత పట్ల మీ మొగ్గు పెరుగుతుంది మరియు సామాజిక సంబంధాలు కూడా పెరుగుతాయి.

వృషభం: ఆదాయంలో మంచి పెరుగుదల దుర్గాదేవి అనుగ్రహం వృషభరాశిపై ఉంటుంది. దుర్గాదేవి ఆశీస్సులతో మీ కెరీర్లో కీలక పాత్ర పోషిస్తారు. అలాగే మీరు మీ పనులన్నింటినీ సానుకూల దృక్పథంతో మరియు ఓర్పుతో పూర్తి చేస్తారు. అయితే మీరు శత్రువులచే దూకుడుగా ఉండకూడదని సలహా ఇస్తారు. తద్వారా మీరు మీ ప్రాజెక్టలను మెరుగ్గా నిర్వహించగలరు. ఉద్యోగ, వ్యాపారాలు చేసే వారికి అమ్మవారి అనుగ్రహం లభిస్తుంది. ఆదాయంలో మంచి పెరుగుదల. మరోవైపు కెరీర్ ప్రారంభించాలనుకునే ఈ రాశి యువకులు ఆశించిన ఫలితాలను పొందగలుగుతారు.



మిథునం : మీరు లక్ష్యాలను సాధిస్తారు మిథునరాశి వారికి దుర్గామాత ఆశీస్సులు ఉంటాయి. మీరు మతపరమైన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. దుర్గాదేవి ఆశీస్సులతో మీ కోరికలు నెరవేరుతాయి. ఉద్యోగం మరియు వ్యాపారం చేసే వ్యక్తులు తమ లక్ష్యాలను సాధిస్తారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. మీరు మీ ఖర్చులను నియంత్రించుకోవాలని సూచించారు. అమ్మవారి కృపతో మీ విజయం గురించి ప్రతిచోటా చర్చ జరుగుతుంది.

కర్కాటకం: ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి కర్కాటక రాశి వారికి దుర్గామాత ఆశీస్సులు లభిస్తాయి, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పనులు పూర్తవుతాయి. మీ అత్తమామలతో మీ సంబంధం స్నేహపూర్వకంగా ఉంటుంది. వారు ఎల్లప్పుడూ సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మీరు ఉద్యోగం మారాలని ఆలోచిస్తున్నట్లయితే దుర్గా దేవి అనుగ్రహంతో మీ కోరిక నెరవేరుతుంది. అయితే, మీరు మీ కుటుంబ ఆరోగ్యాన్ని పూర్తిగా జాగ్రత్తగా చూసుకోవాలి. ఒత్తిడి మరియు ప్రతికూల ప్రభావం మీ పని నాణ్యత మరియు ఫలితాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. కాబట్టి మీ పనిని సరిగ్గా పూర్తి చేయండి.

సింహం: సంబంధాలలో బలం పెరుగుతుంది సింహ రాశికి ఈ కాలం మధ్యస్తంగా ఫలవంతమైనది. శత్రువు దాడిని నివారించడానికి ప్రయత్నించండి. పనితో పాటు కుటుంబం, ఆరోగ్యం పట్ల పూర్తి శ్రద్ధ వహించాలని సూచించారు. దుర్గాదేవి అనుగ్రహంతో మీ అనుకున్నది నెరవేరుతుంది. ఇది మీకు కీర్తిని సంపాదించి పెడుతుంది. మీ జీవిత భాగస్వామిపై దుర్గాదేవి అనుగ్రహం ఉంటుంది. ఇది మీ బంధాన్ని సంతోషపరుస్తుంది. అలాగే జీవిత భాగస్వామితో సంబంధాలు బలంగా ఉంటాయి. మీ పనిలో సోదరులు మీకు సహకరిస్తారు. అయితే కార్యాలయంలోని విభేదాలను పరిష్కరించుకోండి.

కన్య: తొందరపాటు నిర్ణయాలకు దూరంగా ఉండండి కన్యారాశి వారికి దుర్గాదేవి ఆశీస్సులు ఉంటాయి. కన్య కుటుంబం మరియు స్నేహితులతో నాణ్యమైన సమయాన్ని గడుపుతుంది. వారి పూర్తి మద్దతు కూడా లభిస్తుంది. ఇది వ్యక్తిగత మరియు వృత్తిపరమైన స్థాయిలో చాలా కృషి మరియు సానుకూల దృక్పథం అవసరం. ఇది మిమ్మల్ని మరింత విజయవంతం చేస్తుంది. అవివాహిత మరియు సంతానం లేని జంటలు కొన్ని శుభవార్తలను అందుకుంటారు. ఈ రాశికి చెందిన వ్యక్తులు అపరిచితులతో లేదా కొత్త వ్యక్తులతో ఆర్థిక నిర్ణయాలకు తొందరపడవద్దని సలహా ఇస్తారు.

తుల: సమాజంలో ప్రశంసలు తులారాశి వారు దుర్గాదేవి అనుగ్రహంతో ఆశించిన ఫలితాలు పొందుతారు. అలాగే సమాజంలో ప్రతిష్ట పెరుగుతుంది. మీరు మతపరమైన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. దుర్గాదేవి అనుగ్రహంతో, మీ ప్రేమ జీవితం సానుకూలంగా మరియు సంతోషంగా ఉంటుంది. అయితే ప్రత్యర్థులను తక్కువ అంచనా వేయవద్దని సూచించారు. మీ వ్యవహారాలను సజావుగా సాగించేందుకు ప్రయత్నించండి. ఇంటి సభ్యులతో సంబంధాల విషయంలో కొంచెం జాగ్రత్త అవసరం. తల్లి దయతో పనిచేసే వ్యక్తులు వారి బృందం మరియు సహచరులతో మంచి సంబంధాలు కలిగి ఉంటారు.

వృశ్చికం: ఆదాయం పెరుగుతుంది దుర్గాదేవి ఆశీస్సులతో వృశ్చిక రాశివారి ఇంట్లో ఏ శుభకార్యమైనా నిర్వహించుకోవచ్చు. తల్లి ఆశీర్వాదం కారణంగా మీరు మీ పాత పెట్టుబడుల నుండి కొంత మంచి రాబడిని ఆశించవచ్చు. అయితే, కార్యాలయంలో కొన్ని సమస్యలు ఉండవచ్చు. మీరు ఏ రకమైన ఆస్తి నుండి అయినా లాభం పొందే అవకాశం ఉంది. ఆదాయం పెరిగే అవకాశం కూడా ఉంది. దేవి భవాని అనుగ్రహంతో మీ కుటుంబ సభ్యులతో మీ సంబంధం బలపడుతుంది మరియు మీరు వారి కోరికలను నెరవేర్చడానికి ప్రయత్నిస్తారు.

ధనుస్సు: ఆర్థికంగా మెరుగుపడుతుంది దుర్గామాత ఆశీస్సులతో ధనుస్సు రాశివారి ఆందోళనలు తొలగిపోతాయి. మీరు ఆశావాదులు. పనులు సజావుగా సాగుతాయి. పెళ్లికాని ఈ రాశి వ్యక్తులు ఈ కాలంలో ఒక ప్రత్యేక వ్యక్తితో సమావేశం కావచ్చు. మీ సోషల్ సర్కిల్ కూడా పెరుగుతుంది. ప్రజల్లో మీ ఇమేజ్ కూడా మెరుగుపడుతుంది. దుర్గాదేవి అనుగ్రహంతో ఇంట్లో జరిగే ఒత్తిడితో కూడిన పరిస్థితులను సులభంగా ఎదుర్కోగలుగుతారు. వ్యాపారంలో, మీరు ఆర్థిక వ్యవస్థను ఆశించవచ్చు మరియు మీ ప్రేమ జీవితం క్రమంగా ఆనందంగా మారుతుంది.

మకరం: కుటుంబంలో సంతోషం, శాంతి అమ్మవారి అనుగ్రహం వల్ల మకర రాశి వారి జీవితంలో ఎన్నో అభివృద్ధి జరుగుతుంది. మీరు మీ సానుకూల ఆలోచనలు మరియు ఆకర్షణతో ప్రతి సమస్యను అధిగమిస్తారు. కుటుంబం మరియు ప్రియమైనవారితో విశ్రాంతి తీసుకోండి మరియు ఆనందించండి. మాత దుర్గా ఆశీర్వాదంతో, మీ మనస్సులో ఆనందం మరియు ఉల్లాస భావన ఉంటుంది. సృజనాత్మక రంగంతో అనుబంధించబడిన ఈ రాశికి చెందిన వ్యక్తులు త్వరలో దుర్గాదేవి అనుగ్రహాన్ని పొందుతారు. మిత్రులతో అనుబంధం బాగుంటుంది. కానీ మీరు ఒక ప్రాజెక్ట్లో పని చేస్తుంటే, అది అమలు అయ్యే వరకు రహస్యంగా ఉంచండి

కుంభం: వృత్తిలో విజయం దుర్గాదేవి ఆశీస్సులతో కుంభ రాశి వారి కెరీర్ను ఉన్నత స్థాయికి తీసుకెళ్తారు. ప్రశాంతంగా వ్యవహరిస్తుంది. కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు బాగుంటాయి. ప్రతి పనిలో వారికి మద్దతు లభిస్తుంది. వైవాహిక జీవితంలో కొనసాగుతున్న సమస్యలు తీరుతాయి. ఇంట్లో కూడా కొన్ని శుభ కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు. మాతా ఆశీర్వాదం వల్ల మీరు శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. స్నేహితులు మీకు సహాయం చేస్తారు. పెట్టుబడి మీ ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుంది. మీరు వాహనం కొనాలని ప్లాన్ చేస్తారు.

మీనం: కంకణం అదృష్టవంతులు అవివాహిత మీనరాశి వారికి అమ్మవారి అనుగ్రహంతో కంకణం ప్రసాదిస్తారు. మీరు చేసే ప్రతి పనిలో చురుగ్గా పనిచేయడానికి దుర్గా మిమ్మల్ని ప్రేరేపిస్తుంది. ఆమె బలాన్ని కూడా ఇస్తుంది. దీంతో సమాజంలో, రంగంలో గౌరవం పెరుగుతుంది. ఇంట్లో పూజ చేస్తే మనసు ప్రశాంతంగా ఉంటుంది. మీరు కొత్త పనిని ప్రారంభించాలనుకుంటే, దుర్గ నామాన్ని తీసుకొని ప్రారంభించండి మరియు మీరు విజయం సాధిస్తారు. కుటుంబంలో ఏదైనా మతపరమైన కార్యక్రమం నిర్వహించవచ్చు. మీరు పర్యటనకు కూడా వెళ్ళవచ్చు. తండ్రితో మనస్పర్థల కారణంగా వివాదాలు వచ్చే అవకాశం ఉంది. కానీ డైలాగ్ ద్వారా అపార్థాన్ని క్లియర్ చేయడానికి ప్రయత్నించండి.

# శుకుడే తెలిపెనటగా

పరీక్షిత్తుకు శుకుడే తెలిపెనటగా || శుకుడే||
చ. స్వయాన యోగి విరచిత జీవన సూత్రములన్నీ
కలకాలం అవసరమైన మనుగడకిచ్చెను గాదె || శుకుడే||
చ. ఎట్లాంటి ప్రవర్తన ఎల్లాటి మరియాద
ఇట్లాంటి సూచనలన్ని ఒంట పట్టించుకోగా || శుకుడే||
చ. స్నేహము యుత్తమమైనా నీచము జోలికి పోక
సావాస దోషములున్న స్థూపాలే కూలునుయని|| శుకుడే||
చ. సంసార బంధము గూడ సాక్షాత్తూ దైవమేయని
సవ్యాపసవ్యములన్ని సోదాహరించెను మరి || శుకుడే||
చ. అవతార లక్ష్యములన్ని ఆపోశన పట్టునటుల స్కంధ ద్వయము గుండా సలుపంగజేసెను మనలను || శుకుడే||
ప|| తేనెలొలుకు తెలుగు తెలియపరుచు వెలుగు| తే|
చ|| అక్షరమాల క్రమం ఇటునటు జరుగు భేషైన పదములెన్నో కలుగు., కూర్చి మాలగా కట్టినచో జిలుగు సొబగులు దిద్దిన భాషామృతం ఒడిలో ఒలుగు

**రచన: ఉండవిల్లి సుజాతా మూర్తి,విశాఖపట్నం**
**ఫోన్:74166 05529**

ప| అమ్మా మాయమ్మా కరుణించవమ్మా ఇలలో మా తల్లివి నీవే కదమ్మా|| అ||
చ| అందినంత మేర అమర్చినాము శక్తిమేర నిన్ను సేవింతు మమ్మా అష్టోత్తరమైనా శతనామావళియైనా దోషములున్న మన్నింపుమమ్మా||అ||
చ| పూజావిధానమందు మేమిడు హారతి హాయిగ మమ్ముల కాపాడునది మరుపూజకు మేము సన్నద్ధులమై నీ ఆశీర్వాదములే సదా కోరుకుందుము|| అ||
చ| మంగళప్రదమౌ మంగళహారతి మదినిండుగ మాకానందం శాస్త్రోక్తమెంతో ఉత్తమము శ్రీరామరక్షకు సన్మార్గ వర్తనము|| అ||

**రచన:ఉండవిల్లి సుజాతా మూర్తి, విశాఖపట్నం,**
**ఫోన్:74166 05529**

**ఉయ్యాలో ఉయ్యాలా**

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలా
బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలా హెలెయ్‌ఎఉయ్యాలో|
కన్నుల పండుగగా కుసమములెన్నొ తెచ్చి| కన్నుల|
మెండైన నీ ఆశీస్సులడుగుతూ ఉన్నాముఎమెండైన|
నిండైన మనముతో పూజించ వచ్చేము| నిండైన|| ఉయ్యాలో|
పసైండైన పిండి వంటలన్నీ పద్ధతిగా చేసేము.. చేసేము..
చేసేము నీకు ప్రధమంగా నైవేద్యమిడితిమి| నీకు|
ఆ ప్రసాదమే మా జీవన ప్రసాదంగా| ఆ ప్రసాదమే|| ఉయ్యాలో

**రచన: ఉండవిల్లి సుజాతా మూర్తి, విశాఖపట్నం,**
**ఫోన్:74166 05529**

ప|| **అమ్మా.. భద్రకాళి ..**
కరుణించి కాపాడు భద్రకాళి| అమ్మా|
చ|| చల్లని చూపుల చల్లని తల్లి కాళీయను నామమే గానీ అగ్రహమనే విశేషణమే లేని విశేష మహిమలెన్నో కలిగిన| అమ్మా|
చ|| చారిత్రక నిర్మాణంతో చెరగని కోవెలగాయుండి వరంగల్ కోటకు రక్షణకవచమై వెలుగొందుతుంటివి కాదా| అమ్మా|
చ|| మహిమతరగని నీవు మహిన నీవే నీవే మా పాలిట దైవం నీవే నీవే మరెన్నో తరాలకు వెన్ను దన్నునీవెఎఅమ్మా|
చ|| ఇదియే తల్లీ నీకిదియె గీతం శ్రావయామి నృత్యం సమర్పయామి శక్త్యనుసారమె ఇడితిని తల్లీ
"కాళీ"ప్రాశస్త్యం వర్ణించ "పాళీ" ప్రసాదించు మా కరుణతోడ| అమ్మా|

**రచన:ఉండవిల్లి సుజాతా మూర్తి, విశాఖపట్నం**
**ఫోన్:74166 05529**

# డిశంబరు నాటికి ఇళ్లనిర్మాణం పూర్తిచేయాలి

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** డిశంబరు నాటికి లే అవుట్ లలో ఇళ్లనిర్మాణం పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్దంచేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లాలో అమలుజరుగుతున్న రీసర్వే, రెవిన్యూసేవలు, హౌసింగు, జగనన్నస్వచ్ఛ సంకల్పం, జలజీవన్ మిషన్, నాడు-నేడు, నరేగా, రైతుభరోసాకేంద్రాలు, వై.ఎస్.ఆర్.హెల్త్ క్లినిక్ల నిర్మాణం మొదలైన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు, పురోగతి పై పాలకొండ ఆర్.డి.ఒ. కె.హేమలత, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. డిశంబరు 21 తేదీన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఇళ్ల ప్రారంభోత్సవకార్యకమంలో పాల్గొంటారని, జిల్లాలలో నిర్వహించే ప్రారంభోత్సవకార్యక్రమంలో మంత్రులు పాల్గొంటారని కావున లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. లే అవుట్లలో నీరు, కరెంటు, రోడ్లు నిర్మాణం పూర్తిచేయాలని తెలిపారు. లే అవుట్లలో రోడ్లన్నీ వారం రోజులలో పూర్తిచేయాలన్నారు. వారం లక్ష్యాలను పూర్తిచేసినపుడే పనులు జరుగుతాయని తెలిపారు. మెటీరియల్ కొరత ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో కూడా జియో ట్యాగింగు, రిజిస్ట్రేషన్, గ్రౌండిగు పనులు వేగవంతం చేయాలని తెలిపారు. రీసర్వేకు సంబంధించి మ్యుటేషన పూర్తయిన గ్రామాలలో తుది ఆర్.ఒ.ఆర్. లిస్టు ప్రకటించాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రతిరోజు బయో మెట్రిక్ హాజరు పంపించాలని తెలిపారు. యూనిఫారం తప్పనిసరిగా ధరించాలని, ప్రతిరోజు మూడు గంటలనుండి అయిదు గంటలవరకు స్పందన నిర్వహించాలని, అందరు సిబ్బంది దీనికి హాజరుకావాలని ఆదేశించారు.

స్పందన ధరఖాస్తుదారులతో నేరుగా మాట్లాడి సమస్యను పరిష్కరించాలని, వారితో సెల్ఫీఫోటో తో పాటుగా రిపోర్టు అప్ లోడు చేయాలన్నారు. స్పందన పిటిషను దారుతో మాట్లాడకుండా, వారితో ఫోటో లేకుండా పిటిషనును పరిష్కరించినా, తిరస్కరించినా వారి వద్దకు మరల వెళ్లవలసి ఉంటుందని, ఆవిధంగా చేయని ఎడల సంబందిత అధికారుల భాద్యతతీసుకోవలసిఉంటుందని తెలిపారు.



గ్రామీణ నీటి సరఫరా విభాగం, జిల్లా పంచాయతీ రాజ్ ద్వారా చేపడుతున్న నిర్మాణపనులు, విద్యాశాఖ ద్వారా చేపట్టిన నాడు నేడు పనులు వేగవంతం చేయలన్నారు.

కొన్ని మండలాలల అధికారులు ఇస్తున్న తక్కువ పురోగతి నివేదికలవలన, జిల్లా పురోగతి రాష్ట్రస్థాయిలో తక్కువగా ఉంటుందని, కాబట్టి అధికారులు యిచ్చిన లక్ష్యాలు మేరకు పనులు పూర్తిచేసి మంచి పురోగతి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, సబ్ కలెక్టర్ భావన, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై. సత్యం నాయుడు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారి జె. శాంతీశ్వర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యా శాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయ గౌరీ, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో 115వ భగత్ సింగ్ జయంతి

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** షహీద్ భగత్ సింగ్ స్ఫూర్తితో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేంత వరకు ఉద్యమిస్తామని భగత్ సింగ్ జయంతి సందర్భంగా వక్తలు మాట్లాడారు, పార్వతీపురం సీపీఐ ఆఫీసులో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కూరంగి గోపీ నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ,స సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మదరావు, సహాయ కార్యదర్శి తోట జీవన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య జిల్లా సమితి సభ్యులు సింహాద్రి దుర్గారావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బీటీ నాయుడు తదితరులు మాట్లాడుతూ,, భగత్ సింగ్ (1907 సెప్టెంబరు 28%--% 1931 మార్చి 23) భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమం లో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో అతను ఒకడు అన్నారు.భగత్ సింగ్ డి.ఎ.వి పాఠశాలలో మెట్రిక్యులేషన్ పూర్తి చేశాడు. నేషనల్ కాలేజీలో చేరాడు. ఇచ్చట ఆయనకు క్రంతికారులతో పరిచయమైంది. ఇంట్లో వారంతా ఆయనకు వివాహం చేద్దామని చూశాడు. అయన పారిపోయి, ఢిల్లీలోని అర్జున్ పత్రికలో పనిచేయసాగాడు. అక్కడి నుండి కాన్పూరు వెళ్ళిపోయాడు. ప్రతాప్ అనే దినపత్రికలో బలవంత సింగ్ అనే పేరుతో పనిచేయసాగాడు.ఈయనకు తల్లి యెడల అమితమైన ప్రేమ. క్రమంగా విప్లవ కార్యకలాపాలలో తీవ్రంగా పనిచేయ మెడలు పెట్టాడు. పంజాబులోని పేరెన్నికగన్న విప్లవవీరులలో ఒకరుగా ఈయన ప్రసిద్ధిగాంచాడు. లహురులో 1928 అక్టోబరులో సైమను కమిషన్ కు వ్యతిరేకంగా లాలాలజపతిరాయ్ పెద్ద ఉద్యమం లేవదీశాడు. లారీ చార్జలో లజపతిరాయ్ తీవ్రంగా గాయపడి, మరణించాడు. దీనికి ప్రతీకారం చేయదలిచాడు. భగత్ సింగ్, లారీఛార్జ చేసిన డి.ఎస్.పి. సాండర్స్ ను లాలాజీ ప్రధమ మాసికం రోజుననే భగత్ సింగ్, ఆజాద్, రాజగురులు కలిసి పోలీసు స్టేషన్ వద్ద కాల్చి చంపారు.

పార్లమెంటు భవనంలో భగత్ సింగ్, బతుకేశ్వరదత్త, సుఖదేవు, రాజగురు మున్నగు విప్లవకారులు 1929 ఏప్రిల్ 8 న బాంబులు విసిరారు. "వందేమాతరం" "విప్లవం వార్ధల్లాలి" అంటూ నినాదాలు చేసి నిర్బంధింపబడ్డారు.కకోరి



కుట్ర కేసులో భగత్ సింగ్ ఆజాద్ వెంట ఉన్నాడు. విప్లవ వీరుల సంఘాలనా కార్యంలో చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్ లు జంటగా పనిచేశారు అని అన్నారు.1930 మార్చి 23 న భగత్ సింగ్, రాజగురు, సుఖదేవులకు ఉరిశిక్ష విధించారు. చిరునవ్వుతో పోటీపడుతూ ఆ ముగ్గురు ఉరికంబాలెక్కారు. వారు తమ బలిదానంతో భారత ఇతిహాసంలో అమరులయ్యారు. భారత స్వాతంత్ర్యా సౌధానికి పునాది శిలలయ్యారు. విప్లవ కార్యానికి తమ ఆహుతి ద్వారా ప్రాణం పోశారు. విప్లవ జ్వాలా అనగరలేదు. రగులుతానే యండనిపించారు. వారు జీవితం ధన్యమైంది ఏమి అన్నారు. వాళ్ల బాటలో యువజన సంఘం నడుస్తుందని, ఉద్యమ స్ఫూర్తితో యువత సమస్యలపై నిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు పాల్గొన్నారు.

# కడుపులో నొప్పి అని ఆస్పత్రికి.. ఆపరేషన్ చేసి 62 స్టీల్ స్పూన్లు తీసిన డాక్టర్!

లక్నో: ఓ వ్యక్తి తన కడుపులో తీవ్రమైన నొప్పి ఉందని ఆస్పత్రికి వచ్చారు. దీంతో స్కాన్ చేసిన వైద్యులు షాక్ కి గురయ్యారు. వెంటనే ఆపరేషన్ చేసి అతని కడుపులోంచి 62 స్టీల్ చెంచాలు బయటికి తీశారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ముజఫర్‌నగర్‌లో చోటు చేసుకుంది. 32 ఏళ్ల విజయ్‌కు మంగళవారం 2 గంటల సుదీర్ఘ ఆపరేషన్ జరిగింది. ఆ తర్వాత అతన్ని ఐసీయూకి తరలించారు. మీరు స్పూన్లు తిన్నారా? అని అడిగినప్పుడు.. అతడు ఒక సంవత్సరం పాటు వాటిని తింటున్నట్లు తెలిపాడని డాక్టర్ రాకేష్ ఖురానా తెలిపారు.

ఆపరేషన్ సుమారు 2 గంటల పాటు కొనసాగింది. అతను ప్రస్తుతం ఐసీయూలో ఉన్నాడు. రోగి 1 సంవత్సరం నుంచి స్పూన్లు తింటున్నాడు' డాక్టర్ ఖురానా చెప్పారు.

2019లోనూ ఇలాంటి కేసు నమోదైంది. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో ఒక వ్యక్తి కడుపు నుంచి వైద్యులు ఎనిమిది చెంచాలు, రెండు స్క్రూడ్రైవర్‌లు, రెండు టూత్ బ్రష్‌లు, వంటగది కత్తి, డోర్ లాచ్‌ను తొలగించారు.

35 ఏళ్ల వ్యక్తి కడుపు సమస్యతో లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వ వైద్య కళాశాలలో చేరాడు. కడుపులో మొటిమలు ఉన్నాయని ఫిర్యాదు చేయగా, సుందర్‌నగర్‌లోని ఓ క్లినిక్ వైద్యులు అతడి కడుపులో కత్తి ఉన్నట్లు గుర్తించారు. ఎక్స్ రేలో పలు వస్తువులు కూడా ఉన్నట్లు గుర్తించారు. ముగ్గురు



సర్జన్లతో కూడిన బృందం నాలుగు గంటలపాటు శస్త్రచికిత్స చేసి.. అన్ని వస్తువులను విజయవంతంగా తొలగించింది. ఒక సాధారణ వ్యక్తి చెంచా లేదా కత్తిని తినలేనందున రోగి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని, ఇది ఒక అరుదైన కేసు అని వైద్యులు వెల్లడించారు.

# కెఎఫ్‌సి యొక్క ఇటీవలి చిత్రం 'క్షమత'లో, 'లేదు' అనే పదాన్ని వినని ఒక అమ్మాయి ఇష్మీత్ ని కలవండి

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** ఇష్మీత్ జీవిత కాలమంతటా ఎవరో ఒకరు ఆమె చేయి పట్టుకొని, ఆమెను కాపాడుతూ, ఆమెకు మార్గం చూపుతూ నడిపిస్తున్నారు. తాను 'నో' అనే పదం వినలేకుండా ఉన్నానని ఆమె పెద్దగా అరచి చెప్పేవరకూ కూడా. అప్పుడు ఏమి జరుగుతుంది? ఇష్మీత్ ని వీక్షించండి మరియు కెఎఫ్‌సి యొక్క ఇటీవలి చిత్రం 'క్షమత'లో ఆమె ప్రయాణాన్ని అనుసరించండి. ఎన్నో ప్రశంసలు పొందిన చలనచిత్ర నిర్మాత షూజిత్ సర్కార్ గారిచే దర్శకత్వం వహించబడిన ఈ చిత్రం, సైగ భాషల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా పివిఆర్ చాణక్యపురి ఢిల్లీలో ప్రత్యేకమైన పరిశీలనలో కెఎఫ్‌సి ఇండియా జనరల్ మేనేజర్ మోక్ష్ చోప్రా మరియు షూజిత్ గారలచే ఈ రోజు ప్రారంభించబడింది. అష్మిత్ కౌర్ మరియు సప్నా సోనీ గారులచే అందంగా చిత్రీకరించబడి, హృదయాన్ని కదిలించే ఈ చిత్రం, ఇష్మీత్ తాను ఏమి చేయగలదో మరియు ఏమి చేయజాలదో చెబుతూ సామాజిక సంకెళ్ళను ఛేధిస్తూ తెలియజేసే ఆమె జీవితం లోనికి ఒక సమగ్ర వీక్షణను అందిస్తుంది. ఈ స్క్రీనింగ్ అనంతరం, మోక్ష్, షూజిత్, ఓజిల్వీ, ఛీఫ్ క్రియేటివ్ అధికారి, రీతూ శారద మరియు క్యాప్‌స్టోన్ పీపుల్ కన్సల్టింగ్ వ్యవస్థాపకులు మరియు సిఈఓ మరియు విమెన్ లీడర్‌షిప్ ఫోరమ్ ఆఫ్ ఏషియా వ్యవస్థాపకులు డా. సుజయ బెనర్జీ గారలతో కూడిన ఒక ప్యానల్ చర్చ జరిగింది, అందులో ప్యానల్ సభ్యులు మాట మరియు వినికిడి లోపము కొరకు సంభావ్యతను వెలికితీయడంపై తమ అభిప్రాయాలను పరస్పర వినిమయం చేసుకున్నారు. ప్రజలను SpeakSign పట్ల అసక్తి చూపాల్సిందిగా కోరుతూ, ఈ వేడుక వద్ద అతిథులకు కెఎఫ్‌సి యొక్క ప్రత్యేక సమర్థత గల టీము సభ్యులు ఇంద్రజీత్ గారు ప్రాథమిక సైగ భాషలో బోధన ఇవ్వడం జరిగింది.

క్షమత చిత్రం మరియు సమర్థత అసమతుల్యతను భర్తీ చేసే దిశగా బ్రాండ్ యొక్క ప్రయాణం గురించి మాట్లాడుతూ, కెఎఫ్‌సి ఇండియా జనరల్ మేనేజర్ మోక్ష్ చోప్రా, ఇలా అన్నారు, "క్షమత ప్రోగ్రాముపై మా పని మా నియామక విధికి అతీతంగా వెళుతుంది. SpeakSign తో, సమాచార వినిమయం యొక్క ఒక రూపముగా సైగ భాష పట్ల అవగాహన మరియు స్వీకారమును కలిగించడానికి ఉన్న అడ్డంకులను పక్కకు జరుపుతూ మరియు చేకూర్పును బలపరుస్తూ మేము మా ప్రయత్నాలను బలోపేతం చేసుకుంటున్నాము.

# ఇన్వెస్టర్లకు కన్నీరు మిగిల్చిన ఎల్ఐసీ




ఇన్వెస్టర్లను పూర్తిగా నిరాశకు గురిచేసింది. రూ.949 వద్ద లిస్టింగ్ అయిన షేర్ ప్రస్తుతం దాదాపు 34 శాతం వరకు విలువను కోల్పోయింది. ప్రస్తుతం మార్కెట్లో కంపెనీ షేర్లు దాదాపు రూ.628 వద్ద ట్రేడ్ అవుతున్నాయి. అంటే ఒక్కో షేరుకు రూ.321ను ఇన్వెస్టర్లు కోల్పోయారు.

దేశంలోని దిగ్గజ ఇన్సూరెన్స్ కంపెనీ ఈ ఏడాది మార్కెట్లోకి చాలా హైప్ మధ్య ఐపీవోగా వచ్చింది. అయితే ఆరంభంలోనే నష్టాలతో నిరాశపరిచిన ఎల్ఐసీ అదే తీరును కొనసాగిస్తోంది. దీంతో షేర్లను కొనుగోలుచేసిన వారు భారీగా నష్టాలను చూస్తున్నారు. సామాన్య మధ్య తరగతికి చెందిన ఇన్వెస్టర్లు ఎక్కువ మంది ఇందులో ఇన్వెస్ట్ చేశారు. ప్రస్తుతం స్టాక్ మార్కెట్లు కుప్పకూలటంతో పాటు, ఎల్ఐసీ షేర్ల ధర పడిపోవటం వారిలో ఆందోళను పెంచుతోంది.

నెలలు గడుస్తున్నా ఎల్ఐసీ షేర్లు మాత్రం నిరంతరం క్షీణిస్తూనే ఉన్నాయి. ప్రస్తుత సమాచారం ప్రకారం ఎల్ఐసీ ఐపీవోలో ఇన్వెస్ట్ చేసిన వారు రూ.2 లక్షల కోట్లు నష్టపోయినట్లు సమాచారం. దీంతో అనేక మంది కేంద్ర ప్రభుత్వ ఆదాయం కోసం స్వార్థపూరితంగా ఐపీవోను తీసుకొచ్చిందని.. మార్కెట్ పరిస్థితులను సరిగా అంచనా వేయలేదని విమర్శిస్తున్నారు. అందరూ మంచి అవకాశం మించిపోకమునుపే షేర్లను కొనుక్కోవాలని సూచించటంతో ప్రభుత్వరంగంలోని కంపెనీ అని చాలా మంది పెట్టుబడులను పెట్టారు.

2022లో స్టాక్ మార్కెట్‌లో అత్యధికంగా చర్చనీయాంశమైన ఎల్ఐసీ ఐపీవో

రూ.2 లక్షల కోట్ల నష్టం.. లిస్టింగ్ తర్వాత వరుస నష్టాలతో ఎల్ఐసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ కూడా రూ.3.98 లక్షల కోట్లకు పడిపోయింది. %ూ×జ ఖూూ% మార్కెట్లోకి వచ్చినప్పుడు దాని మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.6 లక్షల కోట్లుగా ఉంది. కేవలం కొన్ని నెలల కాలంలోనే మార్కెట్ క్యాప్ రూ.2 లక్షల కోట్లకు పైగా పడిపోయింది.

ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందా..? ఎల్ఐసీ ఐపీవో ద్వారా షేర్లను విక్రయించడంతో ప్రభుత్వం రూ.20,557 కోట్లను సమీకరించింది. ప్రస్తుతం ఇందులో ఇన్వెస్ట్ చేసినవారు భారీగా నష్టపోయారని, దీనికి ప్రభుత్వం పరిష్కారం చూపాలని ఇన్వెస్టర్ల వైపు నుంచి డిమాండ్ పెరుగుతోంది. అయితే ప్రభుత్వం దీనిపై ఎలా స్పందిస్తుందనే విషయాన్ని వేచి చూడాల్సి ఉంది. అయితే నిపుణులు మాత్రం దీర్ఘకాలంలో ప్రయోజనాలను గమనించాలని, తాత్కాలిక నష్టాలను, మార్కెట్ ఒడిదొడుకులను ఇన్వెస్టర్లు పరిగణలోకి తీసుకోవద్దని అంటున్నారు. తొందరపడి తక్కువ ధరలకు విక్రయించి నష్టపోవద్దని ఇన్వెస్టర్లకు సూచిస్తున్నారు.

# ఎస్.కోట మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన



**విజయనగరం:** జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి బుధవారం ఎస్.కోట మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా మండల పరిధిలోని కొత్తతలారి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కె.ఆర్.ఆర్.సి. ప్రత్యేక ఉప కలెక్టర్, సర్వే శాఖ ఏడీలతో కలిసి పరిశీలించారు. దీనిలో భాగంగా గ్రామ శివారులోని రెడ్డివారి కళ్ళాల వద్ద పరిస్థితిని సమీక్షించారు. అక్కడ రైతులతో కలెక్టర్ మాట్లాడారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో సర్వే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని.. వందేళ్ల తరువాత జరుగుతున్న ప్రక్రియ అని దీనికి అందరూ సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న విషయాలకు తగాదాలకు దిగి ప్రక్రియకు అడ్డంకి కలిగించ రాదని సూచించారు.

**వంతెన నిర్మాణానికి సహకారం**

పర్యటనకు వెళ్లిన కలెక్టర్ సూర్యకుమారికి గ్రామస్థులు పలు సమస్యలను మొరపెట్టుకున్నారు. ప్రధానంగా వంతెన లేక రాకపోకలకు ఇబ్బంది అవుతుందని చెప్పగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి వంతెన నిర్మాణం త్వరితగతిన ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ చెప్పారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన ప్రతిపాదనలు త్వరగా పంపించాలని స్థానిక ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అలాగే గ్రామస్థులు చెప్పిన తాగునీరు, రేషన్ పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సంబంధిత విభాగ అధికారులకు సూచించారు. స్థానికంగా ఉన్న వ్యవసాయ సాగు నీటి కాలువలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు

**ఆర్బికే, పోలింగ్ కేంద్రాల తనిఖీ**

కొత్తతలారి గ్రామ సందర్శన అనంతరం కలెక్టర్ సూర్య కుమారి ఎస్.కోట మండల కేంద్ర పరిధిలోని రైతు భరోసా కేంద్రాన్ని, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ-క్రాప్పింగు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, రైతు సంబంధిత సేవలను విస్తృతం చేయాలని ఏవో రవీందర్ కుమార్ ని, ఇతర సిబ్బందిని ఆదేశించారు. ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తహశీల్దార్ కు సూచించారు. స్థానిక బి.ఎల్.వో.లకు ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. ఇంకా ప్రారంభించని.. అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని ఎంపీడీఓ ను ఆదేశించారు. జగనన్న కాలనీల్లో నిర్మాణాలు నవంబర్ మాసం నాటికి పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈకి సూచించారు.

ఆమె వెంట కె.ఆర్.ఆర్.సి. ప్రత్యేక ఉప కలెక్టర్ సూర్యనారాయణ, సర్వే శాఖ సహాయ సంచాలకులు త్రివిక్రమ రావు, ఎస్. కోట తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ శేషుబాబు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ నారాయణమ్మ, కొత్త తలారి సర్పంచ్ అరుంధతి తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ అనేది పేరు కాదు 5కోట్ల ఆంధ్రుల ఆత్మాభిమానం

### మాజీ ఎమ్మెల్యే పీలా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంకు వైకాపా ప్రభుత్వం కుట్రపూరితంగా స్వర్గీయ ఎన్టీఆర్ పేరు తొలగించినందుకు నిరసనగాఅనకాపల్లి స్థానిక,నెహ్రూ చౌక్ జంక్షన్లో బుధవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీ పీలా గోవింద సత్యనారాయణ , అనకాపల్లి నియోజకవర్గ పరిశీలికులు బొర్రా నాగరాజు మాట్లాడుతూ ఒక్క మెడికల్ కాలేజి కూడా నిర్మించలేని జగన్ ప్రభుత్వానికి ఎన్టీఆర్ పేరు మార్చే నైతిక హక్కు లేదని అన్నారు. అంతకుముందు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ రిలే నిరాహార దీక్షలు మూడు రోజుల పాటు నియోజకవర్గంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, ఎన్టీఆర్-బాలకృష్ణ అభిమానులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి దేవస్థానంచే వస్త్రాల పంపిణీ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘం శరన్నవరాత్ర ఉత్సవాల్లో బుధవారం అమ్మవారు శ్రీ ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ పూజలు అభిషేకాలు నిర్వహించారు. దేవీ నవరాత్రులు సందర్భంగా పసుమర్తినవీన్ శ్రీదేవి,(యూఎస్ఏ) దంపతుల సహకారంతో ఆలయంలో నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత జక్కుల సురేష్ కుమార్ శిష్య బృందం కూచిపూడి జానపద , నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో. ఆలయ అధ్యక్షులు బిళ్లపాటి కృష్ణకుమార్ , కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు. కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల్ శ్రీనివాసరావు. కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు మార్చుకున్న అక్కరమాని వెంకట్రావు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13వ వార్డు వైఎస్ఆర్ సిపి పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో తాత్కాలిక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆధార్ కేంద్రం ఈ నెల 3 నుండి 28 వరకు 26 రోజులు పూర్తి చేసుకొని 1210 అప్లికేషన్స్ చేశారు . ఈ సందర్భంగా ఈ ఆధార్ కేంద్రాన్ని పరిశీలించుటకు తూర్పు నియోజకవర్గ సీనియర్ నాయకులు అక్క రమాని వెంకటరావు విచ్చేసి ఆయన ఆధార్ కార్డును కూడా అప్డేట్ చేసుకున్నారు . ఈ ఆధార్ కేంద్రానికి మాకు అన్ని విధాల ఆధార్ మేనేజర్ వేణు గోపాల్ సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## చంద్రబాబుతో 'వన్ టూ వన్' కార్యక్రమంలో నాగ జగదీష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను ఉండవల్లి లో వారి స్వగృహంలో జరిగిన వన్ టూ వన్ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు తో పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారని విజయవాడ నుంచి నాగ జగదీష్ ఫోన్లో మాట్లాడారు. ప్రతి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు సభ్యత్వ నమోదు, పార్లమెంట్ కమిటీలు, అనుబంధం కమిటీలు, బాదుడే బాదుడు, వైసిపి ప్రభుత్వం పెంచిన పన్నులుగురించి, కరెంటు చార్జీలు,రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలు స్థానిక సమస్యలపై పనిచేసిన విధానాలపై అన్ని నియోజకవర్గాలు విషయాలు అడిగి తెలుసుకున్నారని పార్లమెంట్ అధ్యక్షులుగా బాగా పనిచేస్తున్నవని అభినందించారని పార్టీ శ్రేణులకు కొత్త ఓటర్లను నమోదు ఎమ్మెల్సీ ఎన్నికలకు అక్టోబర్ నుండి జరుగుతున్న ఓటర్ నమోద విషయం ఓటర్ లిస్టులు వెరిఫికేషన్ ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్లను అప్రమత్తం చేయాలని నాగ జగదీష్ కి చంద్రబాబు నాయుడు సూచనలు చేశారు.

## టిడ్కో ఇళ్ల వ్యవహారంపై సీపీఎం ఆందోళన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** టిడిపి ప్రభుత్వ హయంలో నగరంలోని ఇల్లు లేని పేదలు 1,40 వేలమంది ఉన్నట్లు గుర్తించి వీరిలో 44200 మంది చేత డిడిలు కట్టించుకున్నారు. 300చ?అడుగుల ఇంటికోసం రూ.500లు, 365 చ.అడుగులకు 25వేలు, 430 చ. అడుగుల ఇంటికోసం రూ.50 వేలు 4 సం.ల క్రితం కట్టించుకున్నారు. ఇవి పేదలకు భారమైనా స్వంతింటికల సాకారం చేసుకునేందుకు వడ్డీలకు అప్పులు చేసి మరీ పేదలు ప్రభుత్వానికి డీడీలు రూపంలో చెల్లించారు. ఎన్నికల్లో ఇల్లులేని పేదలందరకీ ఇళ్ల ఇస్తామని వైసిపి ప్రకటించడం,అధికారం వచ్చింది. కనుక ఇల్లు లభిస్తుందని పేదలంతా సంతోషించారు.ఇపుడు 4 సం.లు తరువాత 44200 మందిలో 3వేల మందికి ఇల్లు ఇవ్వమంటున్నారు. అర్హులు పేర్లు ఇల్లు జాబితాల నుండి తొలగించారు. ఇది అన్యాయం. డీడీలు కట్టిన వారందరికీ వెంటనే ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం డిమాండ్ పార్టీ చేస్తున్నది.

నగరంలో ఇల్లులేని పేదలు 1,40,000మంది. 40వేలపై చిలుకు ఇల్లు మంజూరు చేసి మిగతా వారిని వదిలివేయడం సరికాదు.

నగర పరిధిలో జగనన్న కాలనీ ఇళ్లస్థలాలు..

జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలు పేరుతో ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించడాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తోంది. అయితే వేలమంది అర్హులకు ఈజాబితాల్లో చోటు దక్కలేదు. వీరినందరిని జాబితాలో చేర్చాలి. నగరానికి సుదూరంగా జగనన్న కాలనీ స్థలాలు కేటాయిస్తున్నారు. దీనివలన పేదల ఉపాధి సమస్య ఉత్పన్న మవుతున్నది. ఉపాధి నగరంలో వుంది.ఇల్లు 30 కి.మీ. దూరంలో వుంటే పేదల ఇల్లు వదులు కోవాలా! ఉపాధి వదులు కోవాలా అనే ఆందోళనకు గురవుతున్నారు. కనుక ప్రభుత్వం నగరంలోనే పేదలకు స్థలాలు, ఇల్లు కేటాయించాలి.అప్పుడు ప్రభుత్వం లక్ష్యం నెరవేరుతుంది. పేదల ఇంటి సమస్య పరిస్కారమవుతుంది. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఈదిశగా వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కసరత్తు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శాసన మండలి పట్టభద్రుల నియోజక`వర్గ ఓటరు జాబితాలో ఓటర్ల నమోదు ప్రక్రియ నోటిఫికేషన్ 1-10-2022 న వెలువడనుందని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఈఆర్ఓ, జిల్లా రెవెన్యూ అధికారి కలక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకియు పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సవరించిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా పై 23-11-2022 నుండి 9-12-2022 వరకు క్లెయిములు, అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందని తెలిపారు. 1-11-2022 తేదికి కనీసం 3 సంవత్సరాల ముందు గ్రాడ్యుయేషన్ లేదా తత్సమాన అర్హత పొందిన వారు ఈఆర్ఓ, ఏఈఆర్ఓ అధికారుల కార్యాలయల్లో ఫారమ్-18 దరఖాస్తుతో నమోదు చేసుకోవాలని కోరారు. అభర్థులు తమ విద్యార్హత ఒరిజినల్ సర్టిఫికేట్లను అధికారుల పరిశీలనకు చూపించాల్సి ఉంటుందన్నారు. అలాగే ధరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చునని తెలియజేశారు. వ్యక్తుల ద్వారా గానీ, పోస్ట్ ద్వారా గానీ బల్క్ గా ధరఖాస్తులను స్వీకరించడం జరగదని స్పష్టం చేశారు.

సవరించిన నమోదు షెడ్యూల్ మేరకు జిల్లాలో అర్హులైన ఓటర్లందరూ 7-11-2022 తేదీ లోగా జాబితాలలో నమోదు పొందాలని జిల్లా రెవెన్యూ అధికారి కోరారు. వాలంటీర్లు ఓటర్ల నమోదు ప్రక్రియలో పాల్గొనరాదని స్పష్టం చేశారు. ఒకవేళ పాల్గొన్నట్లయితే వారిపై ఖచ్చితమైన ఆధారాలతో ఎవరైన ఫిర్యాదు చేసిన యెడల ఏఈఆర్ఓ ద్వారా పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ఓటర్లను చైతన్య పరచి నమోదు ప్రక్రియలో సహకరించాలన్నారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేశారు.

ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.కృష్ణ (బిజేపి) , వి.రాజు (బిఎస్ పి) , కృష్ణకాంత్ (వైఎస్సార్ సిపి) , జివిఎన్ చలపతి (సిపిఐ-ఎమ్) , పాశర్ల ప్రసాద్ (టిడిపి ), ఆర్.కె.ఎస్.వి కుమార్ (సిపియమ్) , పి. చంద్రశేఖర్ (సిపిఐ) , ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సుమ బాల, తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో విష్ణువర్ధన్ రెడ్డి పర్యటన



**పాడేరు చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు వారసులు గిరిజన బిడ్డలు అభివృద్ధి కి దూరంగా ఉన్న గిరిజన ప్రజలు మట్టిలో మాణిక్యాలు అని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు, బుధవారం పాడేరు నియోజకర్గంలో చింతపల్లి మండలం బొంగు గూడా లో ప్రజా పోరు యాత్ర లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ప్రజా పోరు యాత్ర పాడేరు ఇంచార్జి కుడా కృష్ణరావు, బీజేపీ చింతపల్లి మండల అధ్యక్షుడు జైతే ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధి కి బీజేపీ ప్రభుత్వం ఈ ప్రాంతానికి నిధులు ఇస్తుంది భారత ప్రభుత్వం అని నరేంద్ర మోదీ నాయకత్వంలో స్వచ్ఛమైన పాలన బీజేపీకే సాధ్యం అని అన్నారు,అల్లూరి సీతారామరాజు నడయాడిన ఈ ప్రాంతంలో లంబసింగి తాజంగి టూరిజం అభివృద్ధి అవుతుంది అని గిరిజన ప్రాంతాల్లో యువత కు అవకాశాలు వస్తాయని గిరిజన మ్యూజియం ఏర్పాటు చేస్తున్నాము అని బీజేపీ కి ఈ ప్రాంతాల్లో బలమైన కార్యకర్తలు ఉన్నారని మారు మూలా గ్రామాల్లో కూడా బీజేపీ అభివృద్ధి చేస్తోందన్నారు బీజేపీ కి మద్దతు ఇవ్వాలని రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు కు కమలం గుర్తుకు ఓటు వేయాలన్నారు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ఉద్యమిద్దాం అల్లూరి వారసులు మీరు మీకు బీజేపీ మీకు ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు ,ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అన్ని ప్రాంతాల్లో రహదారుల విస్తరణకు కేంద్రంలో బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వం లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు, జిల్లా ఇంచార్జి పరుసరామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, గిరిజన మోర్చా జోనల్ ఇంచార్జి రాజారావు, ఎస్సి మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జి రవికుమార్ పెనుమాక ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాకరాపల్లి సుబ్రహ్మణ్యం, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోనంగి బాలయ్య పడాల్,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు రవికుమార్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె శ్రీనివాసరావు,అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఈ ప్రజా పోరు యాత్ర లో పలువురు విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో పలువురు యువకులు బీజేపీ లో చేరారు

## ఉచిత రేషన్ పథకం పొడిగించిన కేంద్రం



**న్యూఢిల్లీ:** పండగ సీజన్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం బుధవారం ఉచిత రేషన్ పథకాన్ని మరో మూడు నెలలు పొడిగించింది. భారతీయ రైల్వేలను అప్‌గ్రేడ్ చేసేందుకు రూ 10,000 కోట్లు ప్రకటించింది. పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకాన్ని మరో మూడు నెలలు పొడిగించాలని కేంద్ర క్యబినెట్ నిర్ణయించిందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏను కేంద్రం నాలుగు శాతం పెంచింది. ఏడో వేతన కమిసన్ సిఫార్సుల ఆధారంగా కేంద్రం డీఏ పెంపు చేపట్టింది. ఇక న్యూఢిల్లీ, అహ్మదాబాద్, ముంబై ప్రధాన రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం రూ 10,000 కోట్లు వెచ్చించే ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. eT-SrDME-WAT-238-2022,

పని వివరణ: వాల్తేరు డివిజన్ నందలి కోచింగ్ డిపోతో కలుపుకుని విశాఖపట్నం రైల్వే స్టేషన్ యొక్క వేస్ట్ మేనేజుమెంట్ మరియు రీసోర్స్ రికవరీ అమలుపరచుట మరియు నిర్దేశిత ప్రదేశం వద్ద పొడి చెత్త ట్రీట్‌మెంట్ సదుపాయం & తడి మరియు పొడి చెత్త ట్రీట్‌మెంట్ ఏర్పాటు అయిదు సంవత్సరాల కాలం నిర్వర్తించుట.

సుమారు పని విలువ: ₹ 1,14,062.50 బయానా: ₹ 25,000/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 1,180/-, పని పూర్తి చేయు కాలం: 05 (అయిదు) సంవత్సరాలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 14.10.2022న 1500 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయుటమైనది.

సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు, వాల్తేరు

PR-549/N/22-23


## కాంగ్రెస్ అధ్యక్ష పదవికి 30న దిగ్విజయ్ సింగ్ నామినేషన్ దాఖలు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల రేసులో పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ పేరు తెరపైకి వచ్చింది. బుధవారం రాత్రి ఢిల్లీ చేరుకోనున్న దిగ్విజయ్ సెప్టెంబర్ 30న తన నామినేషన్ దాఖలు చేస్తారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.రాజస్ధాన్ కాంగ్రెస్‌లో తిరుగుబాటు నేపథ్యంలో అశోక్ గెహ్లాట్ అభ్యర్థిత్వంపై సందిగ్ధం నెలకొనగా తాజాగా కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల రేసులో దిగ్విజయ్ సింగ్, కేసీ వేణుగోపాల్, మల్లికార్జున్ ఖర్గే పేర్లు ముందువరసలో నిలిచాయి. అక్టోబర్ 17న జరిగే అధ్యక్ష ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కూడా పోటీపడుతున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో తాను పోటీ చేయబోననే నిర్ణయానికి రాహుల్ గాంధీ కట్టుబడిఉండటంతో ఎన్నిక అనివార్యం కానుంది.2019 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ పరాజయం అనంతరం కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి రాహుల్ గాంధీ తప్పుకున్నారు. ఆపై తాత్కాలిక అధ్యక్షురాలిగా సోనియా గాంధీ మరోసారి పార్టీ పగ్గాలు చేపట్టారు. జీ-23గా పేరొందిన అసంతృప్త నేతల నుంచి విమర్శలు రావడంతో 2020 ఆగస్ట్‌లో పార్టీ చీఫ్‌గా వైదొలగేందుకు సోనియా సిద్ధమవగా ఆ పదవిలో కొనసాగాలని సీడబ్ల్యూసీ ఆమెకు విజ్ఞప్తి చేసింది.

## పేద విద్యార్థులకు ఉపకార వేతనాలుపంపిణీ కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి రాజపుత్ర సమాజ్ (క్షత్రియ సంక్షేమ సమితి) ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు, ఉపకార వేతనాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. అనకాపల్లి విజయ రెసిడెన్సి హెూటల్లో బుధవారం విశాఖ క్షత్రియ సంక్షేమ సమితి ప్రతినిధి చేకూరి కృష్ణంరాజు ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య తోనే అందరి అభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. మతాలు కులాలకు అతీతంగా విద్యార్థికి కృషి చేస్తున్నామన్నారు. అన్ని స్థాయిల విద్యార్థులకు రెండు లక్షల రూపాయలు పంపిణీ చేశారు. అనకాపల్లి సమితి అధ్యక్షులు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు దంతులూరు వెంకట జగన్నాథరాజు (రాజాబాబు), ప్రధాన కార్యదర్శి పెనుమత్స కృష్ణంరాజు, కోశాధికారి పిన్నమ రాజు శ్రీనివాసరాజు, సంయుక్త కార్యదర్శి గణపతిరాజు రాజా, సహాయ కార్యదర్శులు కొప్పెర్ల సత్యనారాయణ రాజు, చేకూరి సుధాకర్ రాజు, మారెడుపూడి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# నెదర్లాండ్‌తో భారత్ ద్వైపాక్షిక ఒప్పదం

**విజయవాడ (పీఐబీ):** డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ మరియు నెదర్లాండ్స్ రాయబార కార్యాలయం భారతదేశం మరియు నెదర్లాండ్ ల మధ్య ద్వైపాక్షిక ఫాస్ట్-ట్రాక్ మెకానిజంనకు సంబందించిన ఉమ్మడి ప్రకటన పై అధికారికంగా సంతకం చేశాయి. నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ అండ్ ఫెసిలిటేషన్ ఏజెన్సీ అయిన ఇన్వెస్ట్ ఇండియా ద్వైపాక్షిక త్వరిత గతి వ్యవస్థ యొక్క కార్యనిర్వాహక సంస్థ. భారతదేశంలోని నెదర్లాండ్స్ రాయబారి, మార్టెన్ వాన్ డెన్ బెర్గ్ మరియు డీ పీ ఐ ఐ టి కార్యదర్శి శ్రీ అనురాగ్ జైన్ 27 సెప్టెంబర్ 2022న ఉమ్మడి ప్రకటన పై అధికారికంగా సంతకం చేసి మార్పిడి చేసుకున్నారు.

భారతదేశం మరియు నెదర్లాండ్స్ మధ్య ద్వైపాక్షిక త్వరిత గతి వ్యవస్థ భారతదేశంలో పనిచేస్తున్న డచ్ కంపెనీల పెట్టుబడి సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఒక వేదికగా ఉపయోగపడుతుంది. డీ పీ ఐ ఐ టి సంబంధిత మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలు, ఇన్వెస్ట్ ఇండియా మరియు నెదర్లాండ్స్ ఎంబసీ మధ్య సన్నిహిత సహకారంతో ఈ యంత్రాంగం పనిచేస్తుంది. ఈ ఏర్పాటు ద్వైపాక్షిక పెట్టుబడి కార్యకలాపాలను పెంచడానికి ఉమ్మడి ప్రయత్నాలను బలోపేతం చేస్తుంది మరియు సహాయం చేస్తుంది, అలాగే రెండు దేశాలలోని కంపెనీల మధ్య వ్యాపార సహకారానికి మద్దతునిస్తుంది.

"భారత్ మరియు నెదర్లాండ్స్ మధ్య బలమైన ఆర్థిక సంబంధాన్ని గుర్తించడం జరిగింది. కొన్ని డచ్ కంపెనీలు భారతదేశంలో 100 సంవత్సరాలుగా పనిచేస్తున్నాయి, ఇది ఈ సన్నిహిత ద్వైపాక్షిక సంబంధాన్ని వివరిస్తుంది. భారతదేశంలోని డచ్ కంపెనీలను, ముఖ్యంగా ఆర్థిక శాస్త్రం, సైన్స్ మరియు నూతన ఆవిష్కరణలు వంటి ముఖ్య రంగాలలో పనిచేస్తున్న డచ్ కంపెనీలను మరింత ఉత్తేజపరిచేందుకు మా భారతీయ భాగస్వాములతో మరింత సహకరించడానికి మేము ఆసక్తిగా ఉన్నాము," అని భారతదేశంలోని నెదర్లాండ్స్ రాయబారి మార్టెన్ వాన్ డెన్ బెర్గ్ అన్నారు.

"75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకల 'అమృత్ కాల్' సందర్భంగా మన ద్వైపాక్షిక దౌత్య సంబంధాన్ని మరింత పునరుద్ధరించడానికి ఈ త్వరిత గతి వ్యవస్థ పై మనం సంతకం చేస్తున్న ఈ అనుకూలమైన కాలాన్ని నేను ప్రత్యేకంగా ప్రస్తావించాలనుకుంటున్నాను. సానుకూల పారదర్శక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐ) విధానాన్ని కలిగి ఉన్న కొన్ని దేశాలలో భారతదేశం ఒకటి, త్వరిత గతి వ్యవస్థ ప్రక్రియ ప్రారంభానికి ముందే డచ్ కంపెనీలకు సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించడానికి మేము కృషి చేసాము. ఈ సందర్భంలో, మేము చాలా కాలం నుండి ఉన్న సంబంధాన్ని అధికారికం చేస్తున్నాము, "అని డిపిఐఐటి కార్యదర్శి శ్రీ అనురాగ్ జైన్ వ్యాఖ్యానించారు.

"భారత్-నెదర్లాండ్స్ ఆర్థిక బంధం మా ద్వైపాక్షిక సంబంధాలలో ఒక మూలస్తంభంగా ఉంది. ఈ ముఖ్యమైన సందర్భంగా, అనేక రంగాల సహకారాలతో పాటు మన బలమైన రాజకీయ, ఆర్థిక మరియు వాణిజ్య సంబంధాలను మరింత పెంచడం చాలా కీలకం. త్వరిత గతి వ్యవస్థ దశకు చేరుకోకముందే డచ్ కంపెనీల అన్ని సమస్యలను పరిష్కరించడం కోసం మేము ప్రయత్నం చేశాం, ఈ దిశలో నిరంతరం కృషి చేస్తున్నాము, "అని డీ పీ ఐ ఐ టీ జాయింట్ సెక్రటరీ శ్రీ రాజేంద్ర రత్నూ తెలియజేసారు.

"ఈ రోజు మన ద్వైపాక్షిక సంబంధాలకు చాలా ముఖ్యమైన రోజు. భాగస్వామ్య దేశాల మధ్య ద్వైపాక్షిక పెట్టుబడులను ప్రోత్సహించే దిశగా జరిగిన ఈ సంతకాల కార్యక్రమం భారీ ముందడుగు. పరస్పర ఆసక్తి ఉన్న పలు ముఖ్యమైన రంగాలలో అభివృద్ధి కి , ఇండియా-నెదర్లాండ్స్ ఇన్వెస్ట్‌మెంట్ కారిడార్‌ను మరింత పటిష్టంగా చేయడానికి మీతో కలిసి పని చేయడానికి మేము ఎదురుచూస్తున్నాము, "అని ఇన్వెస్ట్ ఇండియా ఎం డి & సీ ఈ ఓ దీపక్ బాగ్లా అన్నారు.

భారతదేశం మరియు నెదర్లాండ్స్ మధ్య దౌత్య సంబంధాలు అధికారికంగా 1947లో ప్రారంభం అయ్యాయి, అప్పటి నుండి, రెండు దేశాలు బలమైన రాజకీయ, ఆర్థిక మరియు వాణిజ్య సంబంధాలు మరియు వివిధ రంగాల మధ్య సహకారాన్ని అభివృద్ధి చేశాయి.

భారతీయ అధికారిక గణాంకాల ప్రకారం, నెదర్లాండ్స్ భారతదేశంలో 4వ అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిదారు. ఏప్రిల్ 2000 మరియు జూన్ 2022 మధ్య, నెదర్లాండ్స్ నుండి భారతదేశానికి దాదాపు 42.3 బిలియన్ల అమెరికన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి వచ్చింది.

2021-2022 సంవత్సరం లో, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 17 బిలియన్ల అమెరికన్ డాలర్లకు చేరుకుంది. నెదర్లాండ్స్‌కు ప్రధానంగా ఖనిజ ఇంధనాలు, ఖనిజ-ఆధారిత ఉత్పత్తులు, సేంద్రీయ రసాయనాలు, విద్యుత్ యంత్రాలు మరియు పరికరాలు, అల్యూమినియం, ఇనుము మరియు ఉక్కు మరియు ఔషధ ఉత్పత్తులను భారతదేశం ఎగుమతి చేస్తుంది.

# ఏయూ వీసీని కలిసిన పూర్వ విద్యార్థి రోమన్ గంట



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అమెరికాలోని కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ(కెఎస్‌యూ) ఆచార్యుడు డాక్టర్ రోమన్ గంట సందర్శించారు. ఏయూ బయో కెమిస్ట్రీ విభాగం పూర్వవిద్యార్థి అయిన డాక్టర్ రోమన్ ఉదయం విభాగ విద్యార్థులకు ప్రత్యేక ప్రసంగం అందించారు.మానవుల్లో, ఇతర జీవుల్లో వచ్చే వివిధ వ్యాధులు, వాటికి అధునాత సాంకేతికతతో వాక్సీన్‌ను కనుగొనే విధానాలపై ప్రసంగించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్ రంగాలో చేపడుతున్న సంస్కరణల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఏయూను సరికొత్త శిఖరాలకు చేర్చే విధంగా దార్శినికంగా పనిచేస్తున్నారన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థులు అత్యున్నత స్థానాలలో స్థిరపడటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏయూలో గౌరవ ఆచార్యునిగా సేవలు అందించాలని ఆహ్వానించారు.తన ప్రగతికి కారణమైన తల్లివంటి ఆంధ్రవిశ్వవిద్యాలయానికి సేవ చేయడానిక తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని డాక్టర్ రోమన్ గంట అన్నారు.

కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య సుభాషిణి దేవి, ఆచార్య టి. రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇ-ఫామ్ మార్కెట్ పై అవగాహన సదస్సు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పలక యశోద అధ్యక్షతన పరిపాలన భవనంలో ఈ ఫామ్ మార్కెట్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ యశోద మాట్లాడుతూ. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, సహకారంతో రైతుకు మొదటిసారిగా సాధికారికత సాధించే దిశగా ఇ-ఫామ్ మార్కెటింగ్ ఉపయుక్తమవుతుందని చైర్మన్ పలకా యశోద రవి తెలియజేశారు. రైతుకు సంబంధించి ఎన్నో సమస్యలకు ఈ ఇ-ఫామ్ మార్కెటింగ్ వేదిక పరిష్కారం చూపుతోందని ఇందుకుగాను రైతులకు సమగ్ర అవగాహన కల్పించాలని ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, విలేజ్ పాయింట్ పర్సన్స్ వారిని మార్కెట్ కమిటీ కార్యదర్శి డి శకుంతల కోరారు. ఇటు రైతులు తమ పండించే పంటలకు పోటీధరను కల్పిస్తూ, అటు వర్తకులకు నాణ్యమైన సరుకులు అందించే ఒక సమగ్రమైన సాంకేతిక వేదిక ఇ-ఫామ్ తెలియజేస్తూ రైతులకు సంబంధించి అనేక సమస్యలు ఇది చక్కటి పరిష్కారం అవుతుందని జిల్లా వ్యవసాయ అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ ఆఫీసర్, బి రవి కిరణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైంటిస్ట్ కో ఆర్గనైజర్ డేట్ విశాఖపట్నం, అనకాపల్లి మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్, ఎల్ ఎఫ్ సి ఎల్ పాల్గొని రైతులు పండించే పంటలకు నాణ్యమైన ఉత్పత్తిని సాధించడానికి మెలుకువలు ఇ-ఫామ్ ద్వారా తెలియజేస్తుందని. మార్కెట్ ద్వారా రైతులకు పండించే పంటలకు మంచి ధర వస్తుందని చైర్మన్ పలకా యశోద రవి తెలియజేశారు

# మత్స్యకార సంఘాలతో జేసీ సమావేశం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మత్స్యకారులు సంయమనం పాటించాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ అన్నారు. విశాఖ కంటైనర్ టెర్మినల్ వద్ద మత్స్యకారుల ఆందోళనలకు సంబంధించి బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మత్స్యకార సంఘాలతో జాయింట్ కలెక్టర్ ఆర్డీవో, మత్స్యకార సహాయ సంచాలకులు తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా మత్స్యకార సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గతంలో పోర్ట్ యాజమాన్యంతో జరిగిన ఒప్పందాలను జాయింట్ కలెక్టర్ కు వివరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివాద పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. మత్స్యకార సంఘాల నాయకులు ఈ సమస్యకు సంబంధించి ఏమైనా వినతులు ఉంటే ఆర్డీవో కి సమర్పించాలని అన్నారు. త్వరలోనే ఈ విషయమై ఉన్నతాధికారులతో సమీక్షించి సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతవరకు ప్రభుత్వ ఆదేశాలను గౌరవించాలని కోరారు.

ఈ సమావేశంలో మత్స్యకార సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఓడముతిల పెంటయ్య, అధ్యక్షులు సురకల జయకుమార్ (జంపన్న), వైస్ ప్రెసిడెంట్ తాతాజీ, సెక్రెటరీ అయ్యప్పరాజు, నగర ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్, తదితర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లతో జీవీఎంసీ కమిషనర్ సమావేశం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): "టిడ్కో" గృహాల లబ్ధిదారులకు ఋణాలు మంజూరు చేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు బ్యాంకు అధికారులను కోరారు. బుధవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ బ్యాంకుల అధికారులు, యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ పాపు నాయుడుతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎపి టిడ్కో సంబంధించి గృహాల లబ్ధిదారులకు ఋణాలు మంజూరుకు సహకరించాలని బ్యాంకు అధికారులని కమిషనర్ ఆదేశించారు. నగరంలో పేద ప్రజలకు గూడు కల్పించాలనే మంచి ఉద్దేశ్యంతో గృహాలు మంజూరు చేయడం జరిగిందని, బ్యాంకర్లు ఋణాలు మంజూరులో అలసత్వం ప్రదర్శించరాదని ఆదేశించారు. బ్యాంకుకు కావలిసిన వివిధ లబ్ధిదారుల ఋణ దరఖాస్తులను సక్రమంగా పూర్తి చేసి బ్యాంకు అధికారులకు అందించాలని జివిఎంసి యుసిడి విభాగపు అధికారులను ఆదేశించారు. పూర్తిఅయిన ప్రతి ఇంటికి ఋణాలు మంజూరు చేయించి, రిజిస్ట్రేషన్ చేసి లబ్ధిదారునికి అందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. బ్యాంకర్లు కూడా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఋణ మంజూరు వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో అన్ని బ్యాంకుల మేనేజర్లు, జివిఎంసి డిపిఓలు, ఎపిడి లు, సిఓలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేజోన్‌పై సూరిశెట్టి ఆవేదన



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రైల్వే జోన్ విషయంలో ఆంధ్రప్రదేశ్ పై కేంద్రం చిన్నచూపు తగదని వైయస్ ఆర్ సిపి పట్టణ ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు అన్నారు. 2019 ఫిబ్రవరి 17న అప్పటి రైల్వే మంత్రి పియూష్ గోయల్ విశాఖ రైల్వే జోన్ ప్రకటించి, యిప్పుడు జోన్ సాధ్యం కాదని ప్రకటించటం ఆశ్చర్యంగా ఉందన్నారు. గత 20 ఏళ్లగా రైల్వే పరంగా ఆంధ్రప్రదేశ్ వివక్షతకు, వెనుకబాటు కు గురి అవుతుందన్నారు. దేశంలోనే రైల్వే కు ట్రావెల్ తో పాటు సరుకు రవాణా, పార్శిల్ వంటి ద్వారా అత్యదిక రెవెన్యూ డివిజన్‌గా విశాఖ విజయవాడ నిలిచినా, కేంద్రానికి ఆంధ్రపై ఈ చిన్న చూపు ఎందుకో తెలియడం లేదు అని రమణ అప్పారావు అన్నారు.వారణాసికి వెళ్లే యాత్రికుల లో నలభై శాతం మంది ఆంధ్రప్రదేశ్ నుంచి వెళుతున్నారని, 20 సంవత్సరాలుగా విశాఖ నుంచి వారణాసికి ట్రెయిన్ వెయ్యాలని మన పార్లమెంటు సభ్యులు అడుగు తున్నా, అవి చివరికి అరణ్యరోధన గానే మిగిలిపోయాయని రమణ అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ రైల్వే జోన్, విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఆంధ్రప్రదేశ్‌కుఅన్యాయం చేయకుండా, కేంద్రం పునరాలోచించాలని రమణ అప్పారావు కోరారు.

# ఇందిరా దేవి అంత్యక్రియలు.. తల్లికి మహేష్ అంతిమ సంస్కారాలు





టాలీవుడ్ సూపర్ స్టార్ కృష్ణ ఘట్టమనేని భార్య ఇందిరా దేవి బుధవారం రోజు తెల్లవారుజామున కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆమె మృతి పట్ల చాలామంది సినీ ప్రముఖులు అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఇక ఉదయం పద్మాలయ స్టూడియో వద్ద ఇందిరా దేవికి ప్రత్యేకంగా నివాళు లర్పించగా ఆ తర్వాత ఆమె అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలను కొనసాగించారు. ఇక మహేష్ బాబు కూడా తన తల్లికి గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

మహేష్ కన్నీటి పర్యంతం ఘట్టమనేని ఇంటి పెద్ద కోడలు ఇందిరా దేవి హఠాత్తుగా మరణించడంతో ఆ కుటుంబంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలముకున్నాయి. ముఖ్యంగా తల్లిని ఎంతగానో ప్రాణానికి ప్రాణంగా ప్రేమించే మహేష్ బాబు ఈ వార్తను తట్టుకోలేకపోయాడు. గతంలోనే తన తల్లి గురించి చాలా గొప్పగా చెబుతూ ఎమోషనల్ అయినా మహేష్ ఇప్పుడు ఆమె లేకపోవడంతో కంటతడి పెట్టుకున్నాడు.

ఇందిరా దేవికి ప్రత్యేకంగా టాలీవుడ్ సినీ ప్రముఖులు నివాళు లర్పించారు. పద్మాలయ స్టూడియో నుంచి ఆమె అంతిమయాత్రను కొనసాగించారు. జూబ్లీహిల్స్ లోని మహాప్రస్థానం వరకు కొనసాగిన ఈ అంతిమయాత్రలో టాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు ఘట్టమనేని కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

కడసారి వీడ్కోలు ఇక హిందూ సంప్రదాయం ప్రకారం ఘట్టమనేని ఇందిరా దేవి గారికి ప్రత్యేకంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మహేష్ బాబు కుమారుడిగా తన బాధ్యతను కూడా గౌరవప్రదంగా పూర్తి చేశాడు. తన తల్లికి సాంప్రదాయ పద్ధతిలో అంతిమ సంస్కారాలు నిర్వహించిన మహేష్ బాబు కడసారి వీడ్కోలు పలికాడు. ఆ క్షణంలో కూడా మహేష్ బాబు కంటతడి పెట్టుకున్నాడు. ఇటీవల అనారోగ్యంతో ఇందిరా దేవి గచ్చిబౌలిలోని ఏఐజి హాస్పిటల్ లో చేరారు. అయితే ఆమె త్వరగా కోలుకొని మళ్ళీ ఇంటికి వస్తారు అని కుటుంబ సభ్యులందరూ కూడా ఎంతగానో కోరుకున్నారు. కానీ పరిస్థితి విషమించడంతో ఆమె బుధవారం తెల్లవారుజామున కన్నుమూశారు. చివరి నిమిషం వరకు వైద్యులు ఆమెను రక్షించేందుకు ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం దక్కలేదు.

అమ్మంటే దేవుడితో సమానం

సూపర్ స్టార్ కష్ణ సతీమణి, మహేశ్ బాబు మాతృమూర్తి ఇందిరా దేవి ఇక లేరు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను రెండు రోజుల క్రితం హైదరాబాద్ లోని ప్రముఖ ఆస్పత్రిలో చికిత్స అందించారు. ఈ క్రమంలోనే బుధవారం (సెప్టెంబర్ 28) ఉదయం ఇందిరా దేవి కన్నుమూశారు. దీంతో సినీ ఇండస్ట్రీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘట్టమనేని ఫ్యామిలీ తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయింది. సినీ ప్రముఖులు, పెద్దలు దిగ్భ్రాంతికి లోనయ్యారు. సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతూ నివాళులు అర్పిస్తున్నారు. ఇక తన తల్లి గురించి మహేశ్ బాబు ఎమోషనల్ గా చెప్పిన మాటలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

టాలీవుడ్ దిగ్భ్రాంతి.. టాలీవుడ్ లో వరుసగా విషాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల ప్రభాస్ పెద్దనాన్ని కృష్ణంరాజు మరణించిన విషయం తెలిసిందే. ఆయన మరణవార్త మరవకముందే తెలుగు చిత్రసీమలో మరో విషాదం అలుముకుంది. సూపర్ స్టార్ కష్ణ సతీమణి, మహేశ్ బాబు మాతృమూర్తి ఇందిరా దేవి అనారోగ్యంతో బుధవారం తుదిశ్వాస విడిచారు. ఆమె మరణ వార్త విని టాలీవుడ్ దిగ్భ్రాంతికి లోనయింది.

విడదీయలేని అనుబంధం సినీ పెద్దలు, ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతూ పోస్ట్ లు పెడుతున్నారు. ఇందిరా దేవి కుమార్తె, మహేశ్ బాబు సోదరి మంజుల ఇప్పటికే తన తల్లి గొప్పదనం గురించి చెబుతూ ఎమోషనల్ గా రాసుకొచ్చింది. ఇక సూపర్ స్టార్ మహేశ్ బాబుకు తన తల్లి ఇందిరా దేవితో విడదీయలేని అనుబంధం ఉంది. పలు సందర్భాల్లో ఆమె గురించి చాలా సార్లు ఎమోషనల్ గా చెప్పాడు.

అమ్మంటే దేవుడితో సమానం.. ప్రస్తుతం ఈ మాటలకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో "నాకు అమ్మంటే దేవుడితో సమానం. ఎప్పుడూ.. సినిమా విడుదలకు ముందు అమ్మ దగ్గరకు వెళ్లి కాఫీ తాగుతాను. ఆ కాఫీ తాగితే దేవుడి గుళ్లో ప్రసాదం తిన్నట్లు ఉంటుంది. ఆవిడ ఆశీస్సులు నాకు ఎంతో ముఖ్యం. అందుకే నాకు ఈ సక్సెస్ వచ్చింది. ఎపిక్ బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలన్ని అందరి తల్లులకు అంకితం ఇస్తున్నాను" అని ఎమోషనల్ గా మహేశ్ బాబు తెలిపాడు.

ఈ నిజంతోనే జీవితాంతం బతకాలి.. అలాగే మహేశ్ బాబు చాలా వరకు తల్లి సెంటిమెంట్ ఉన్న చిత్రాలు చేశారు. అందులో నాని, వన్ నేనొక్కడినే సినిమాలు ఉన్నాయి. వన్ నేనొక్కడినే సినిమాలో ఓ బాలుడికి తల్లి చనిపోయిందంటూ చెప్పే సీన్ ఉంటుంది. ఇప్పుడు ఆ వీడియో కూడా సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. 'మీ అమ్మ చనిపోయింది. ఈ నిజంతోనే నువ్వు జీవితాంతం బతకాలి. ఇక నుంచి నువ్ అమ్మ లేకుండా ఆడుకోవాలి. అమ్మ లేకుండా తినాలి. అమ్మ లేకుండా పెరగాలి. అమ్మ లేకుండా పడుకోవాలి. అన్ని అమ్మ లేకుండానే..' అంటూ ఉండే ఈ వీడియో కన్నీళ్లు తెప్పిస్తోంది.

వెక్కి వెక్కి ఏడ్చిన సితార మహేశ్ బాబు సితార కూడా తన నానమ్మ మరణాన్ని జీర్ణించుకోలేకపోతుంది. ఇందిరా దేవి పార్థివ దేహం ముందు కూర్చొని వెక్కి వెక్కి సితార ఏడుస్తుంటే మహేశ్ బాబు ఓదారుస్తున్నారు. నానమ్మతో సితారకు మంచి అటాచ్ మెంట్ ఉందట. సితార తరచూ నానమ్మ ఇంటికి వెళ్తూ ఉండేదట.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.